ఐఆర్ఎస్, యఫ్‌బిఐ, యుఎస్ లేబర్ డిపార్ట్‌మెంట్, మాఫియా, లేబర్ యూనియన్లు ఇవన్నీ వాటికన్‌లో భాగమా?
వాటికన్‌కు ఈ ప్రభుత్వ సంస్థలకు పోప్ సూపర్ బాసా?

# పోప్ యొక్క రహస్యములు

టోనీ అలామో చే 1983లో వ్రాయబడింది



వాటికన్ స్నో వైట్ లాగా ఫోజుకొడుతోంది. కానీ అది వ్యభిచారిణి అని, "గొప్ప వేశ్య" అని, ఒక చెడ్డ మతవిధానము (ప్రకటన గ్రంథము 19:2)[1] అని పరిశుద్ధ గ్రంథము చెప్తోంది. యునైటెడ్ స్టేట్స్‌తో సహా ప్రతి దేశములోని ప్రభుత్వ సంస్థ శాఖలను ఆమె తన తొత్తులైన మరుగుజ్జుల కింద వాడుకొంటున్నది. ఆమె ప్రభుత్వములో ఎంత ఎక్కువ అధికారమును ఆధిపత్యమును పొందుకొంటుందో అంత ఎక్కువగా తనయొక్క "స్నో వైట్" మారువేషములో తెరవెనుకకు దాగిపోతూ ఉంటుంది. దానివల్ల తనయొక్క ప్రతివిధమైన దుష్టకార్యమునకు ప్రభుత్వమును వినియోగించుకుంటుంది. ఆ దుష్టకార్యములకు ప్రభుత్వమే నిందించబడుతుంది.

కారణము: ఆమె సాతాను రాణి (పెద్ద వేశ్య) వలె ఆసీనురాలై ఉండటానికి రోమన్ క్యాథలిక్‌కు చెందని ప్రతి ఒక్కరిని, ప్రతివిధమైన అభిప్రాయములను త్రోసి పుచ్చుటకు, పీడించుటకు, నాశనము చేయుటకు, నిషేధించుటకు చట్టాలను అమలుపరచటానికి.

ఈ సర్పము వంటి వాటికన్ ప్రపంచ ప్రభుత్వముపై మరియు చర్చిపై ఆధిపత్యం చెలాయిస్తూ, వాటిని నియంత్రించాలనే తన చిరకాల వాంఛ కారణంగా.. ప్రపంచ ప్రభుత్వమును మరియు యుఎస్ ప్రభుత్వమును ఉత్సాహవంతులైన, సుశిక్షితులైన, అంకితభావం గల జెస్యూట్ భక్తులతో కలుషితం చేసింది. ఫలితంగా ఇప్పుడు ఐక్యరాజ్య సమితి (ఆమె సృష్టించినదే),[2] శ్వేతసౌధం, కాంగ్రెస్, ప్రతి రాష్ట్రము మరియు కేంద్ర పౌర, మరియు సాంఘిక ప్రభుత్వ సంస్థలు, యుఎస్ లేబర్ డిపార్టుమెంట్, ఐఆర్ఎస్, యఫ్‌బిఐ, సుప్రీంకోర్టు, న్యాయ వ్యవస్థలు, సాయుధ బలగాలు, రాష్ట్ర, కేంద్ర మరియు ఇతర పోలీసు విభాగాలతో పాటు అంతర్జాతీయ బ్యాంకింగ్ మరియు ఫెడరల్ రిజర్వు వ్యవస్థలు (ఇల్యూమినటి మరియు ఏజెంటూర్ అని పిలుస్తారు) లేబర్ యూనియన్లు,[3] మాఫియా, ప్రఖ్యాతిగాంచిన బడా మీడియా సంస్థలను ఆమె (వాటికన్) నియంత్రిస్తోంది.

ఈ చెడ్డ మతవిధానము (వాటికన్).. యుఎస్ రాజ్యాంగమును తొలగించి, తన ఏక ప్రపంచము, భిన్నమతావలంబీకులకు (రోమన్ క్యాథలిక్ కానివారు ఎవరైనా) మరణకరమైన సాతాను చట్టములను నెలకొల్పడానికి చాలా సమీపముగనున్నది.

అధ్యక్షుడు జార్జి వాషింగ్టన్ యొక్క అత్యంత గౌరవనీయుడైన జనరల్ లఫాయేట్ ప్రవచనాత్మకముగ ఇలా చెప్పెను, **"అమెరికా ప్రజల యొక్క స్వేచ్ఛాస్వాతంత్ర్యములు ఎన్నడైనా నాశనమవుతాయంటే.. అవి రోమన్ క్యాథలిక్ చెడ్డ మతవిధానము యొక్క మతాచార్యవర్గం చేతుల్లోనే నాశనమవుతాయి."**[4]

గిల్రాయ్ అనే రోమన్ క్యాథలిక్ ఆర్చిబిషప్ దాదాపు యభై సంవత్సరాల కిందట ఆస్ట్రేలియాలో ఇచ్చిన ఒక ప్రసంగములోని కొన్ని భాగములలో వివరముగా వెల్లడించిన ప్రణాళికలు చరమాంకానికి చేరడాన్ని నేడు మనము చూస్తున్నాము.

> **"రోమన్ క్యాథలిక్కులమైన మనం మాత్రమే ఉండాలనేది రోమన్ క్యాథలిక్ వారి ధర్మసూత్రం. అన్యమతావలంబనులు (రోమన్ క్యాథలిక్ కాని వారిని) అందరినీ ఎన్నికల వద్ద మనం ఓడించాలి. వ్యతిరేకమైన తంత్రములు భయంకరమైనవని పరిశుద్ధుడైన తండ్రి చెప్పుచున్నారు. ప్రజాసేవలు త్వరలో నూటికి నూరుపాళ్లు రోమన్ క్యాథలిక్‌కి చెందినవై యుండాలని పరిశుద్ధ తండ్రి (పోప్) కోరిక. ప్రొటెస్టెంట్లు, యూదులు, మరియు అన్యమతావలంబికులకంటే రోమన్ క్యాథలిక్ వారికి రహస్యముగా ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగములు ఇచ్చినప్పుడు అనుమానము రాకుండా జాగ్రత్త తీసుకొనవలెను."**

ప్రభువు చెప్పినట్లుగ (ప్రకటన గ్రంథము 18:24) లక్షలాది మంది ప్రజలు వాటికన్ చేత ఊచకోత కోయబడ్డారు. ఈ సత్యము చరిత్రలో లిఖితమైయున్నది. యూరపులో రోమన్ క్యాథలిక్ వారి విచారణలో 6 కోట్ల 80 లక్షల మంది ఈ పెద్ద తెగ వారిచేత హింసించబడి, అవయవములు తెగనరకబడి, వధించబడిరి.[5] పరిశుద్ధ బర్తొలోమయి వధ దినమున దాదాపుగ లక్ష మంది ప్రొటెస్టెంట్లను ఊచకోతకోసిరి.[6] అంతర్యుద్ధమునకు కారణము పోప్ ఆధిపత్యమేనని అధ్యక్షుడు అబ్రహాం లింకన్ ఈ క్రింది మాటలద్వారా నిందించెను:

> **"జెస్యూట్ల యొక్క కుటిలమైన, గూఢమైన ప్రభావము లేకపోతే ఈ యుద్ధము ఎన్నటికీ సంభవించేది కాదు. దీనికి పోప్ మతాధికారమే కారణము. ఫలితంగా ఇప్పుడు మన దేశము తన అత్యుత్తమ కుమారుల రక్తముతో ఎర్రబడుటను మనము చూస్తున్నాము."** లింకన్ ఇంకా ఇలా చెప్పారు, **"అత్యుత్తమమైన, అతి విశాలమైన, అత్యున్నతమైన మనఃస్సాక్షి యొక్క స్వేచ్ఛకు నేను అనుకూలం. కానీ.. పోప్ మరియు అతని అనుచరులైన మతపెద్దలు వారికి అవకాశం దొరికినపుడు నా భార్యను తగులబెట్టాలని, నా పిల్లలను గొంతునులిమి చంపాలని, నా గొంతు కోయాలని వారి మనఃస్సాక్షి ఆదేశిస్తోందని.. వారి యొక్క సలహాసభలు, మతవాదులు, వారి మతపరమైన చట్టముల ద్వారా నాకు చెప్పినంత కాలం పోపు, అతడి అనుచరులైన పాపిస్టులకు మనఃస్సాక్షి యొక్క స్వేచ్ఛను నేను ఇవ్వలేను."**[7]

వాటికన్ గురించి అబ్రహాం లింకన్ అనేక రహస్యములను బట్టబయలు చేసిన కారణంగా ఆయన ముందుగానే చెప్పినట్లుగా ఆయన చంపివేయబడ్డారు. అవును, రోమ్ ఉత్తరువులు మేరకు ఆయన జెస్యూట్ల చేత హత్యచేయబడ్డాడు.[8] అబ్రహాం లింకన్ కాలం నుండీ వాటికన్ మారలేదు.

## జె.యఫ్.కె. యొక్క ప్రాణాంతక పొరపాటు

"మీరు రోమను మత చట్టముల ప్రకారము నడుచుకొంటారా లేక యుయస్ రాజ్యాంగము ప్రకారము నడుచుకొంటారా?" అని జాన్ యఫ్. కెనెడీని వాటికన్ అడిగినప్పుడు వారికి కెనెడీ ఇలా సమాధానం చెప్పారు, "యుయస్ రాజ్యాంగమును బట్టే."[9] ఇది అధ్యక్షుడు కెనెడీ చేసిన ప్రాణాంతక పొరపాటు. అతడి హత్యకు రోమ్ ఆదేశించింది. జెస్యూట్లు కుట్ర పన్ని అమలుచేశారు. అధ్యక్షుడైన లింకన్‌ని ఎలా చంపారో అలాగే ఇతనిని చంపారు. కెనెడీ హత్య గురించి బాగా తెలిసిన వారిని కూడా అంతమొందించారు.

కెనెడీ హత్యపై దర్యాప్తు చేయించాలని అమెరికా ఎలుగెత్తినపుడు చీఫ్ జస్టిస్ ఎర్ల్ వారెన్ (వాటికన్ యొక్క రహస్య నైట్స్ ఆఫ్ కొలంబస్ సభ్యుడు)ను ఈ దర్యాప్తు కోసం నియమించారు. అతడు ద్వంద్వవైఖరి అవలంబించి రెండు రకాలుగా మాట్లాడుచూ చాలా కాలం గడిపివేశాడు. ఆ తరువాత పరిశోధనను మూసేశాడు. పోప్ చెప్పినట్లు "వ్యతిరేక చర్యలు చాలా ప్రాణాంతకమైనవి." అధ్యక్షుడు కెనెడీ.. అబ్రహాం లింకన్ యొక్క గొప్ప

---

**1** ప్రకటన గ్రంథము 17:1-5, 15 **2** *Vatican Imperialism in the Twentieth Century* (20వ శతాబ్దంలో వాటికన్ సామ్రాజ్యవాదము), ఆవ్రో మన్‌హట్టన్, 167-170 పేజీలు **3** *Vatican Imperialism in the Twentieth Century* (20వ శతాబ్దంలో వాటికన్ సామ్రాజ్యవాదము), ఆవ్రో మన్‌హట్టన్, 162 పేజీ **4** *50 Years in the "Church" of Rome* (రోమా చర్చిలో 50 సంవత్సరాలు), చార్లెస్ చినికీ, 483 పేజీ (1886 నాటి ప్రచురణ అసలు ప్రతి, పిడిఎఫ్ లభించును – పిడిఎఫ్ 342 పేజీ) **5** *Smokescreens* (పొగ తెరలు), జాక్ ఛిక్, 35వ పేజీ **6** *History of the World in a Christian Perspective, Vol. II* (ఒక క్రైస్తవుని దృష్టిలో ప్రపంచ చరిత్ర, 2వ భాగం), ఎ బెక, 1981, 352వ పేజీ **7** *50 Years in the "Church" of Rome* (రోమా చర్చిలో 50 సంవత్సరాలు), చార్లెస్ చినికీ, 498 మరియు 503వ పేజీ (1886 నాటి ప్రచురణ అసలు ప్రతి, పిడిఎఫ్ లభించును – పిడిఎఫ్ 352 మరియు 355 పేజీ) **8** *50 Years in the "Church" of Rome* (రోమా చర్చిలో 50 సంవత్సరాలు), చార్లెస్ చినికీ, 512 పేజీ (1886 నాటి ప్రచురణ అసలు ప్రతి, పిడిఎఫ్ లభించును – పిడిఎఫ్ 361 పేజీ) **9** *Vatican USA* (వాటికన్ యుయస్ఏ), నినో లోబెల్లో, ట్రైడెంట్ ప్రెస్ 79, పేజీలు 161-166

ఆరాధకుడు, మరియు అతడి అనుచరుడు అని, లింకన్‌కు తెలిసిన విషయాలు ఆయనకూ తెలుసునని గుర్తుంచుకోండి.

మూడు కోట్ల మందికి పైగా చనిపోయిన (అందులో అరవై లక్షల మంది యూదులు — మారణహోమం)[10] రెండవ ప్రపంచ యుద్ధాన్ని రచించింది, పోషించింది వాటికనే. హిట్లర్, ముస్సోలిని, ఫ్రాంకో అందరూ ఈ తెగలో (రోమన్ క్యాథలిక్ తెగ)[11] సభ్యులే. లోకాన్ని క్రీస్తుకొరకు జయించుటకు కాక క్రీస్తు విరోధి అయిన వాటికన్ కొరకు ఈ యుద్ధము చేశారు.

నేడు మధ్య అమెరికా మరియు దక్షిణ అమెరికాలో సంక్షోభం, క్యూబాలో మరియు కరీబియన్ అంతటా.. జెస్యూట్ల చేత శిక్షణ పొందిన క్యాస్ట్రో[12] యొక్క నిరంకుశత్వము, లెబనానులో ఐర్లండులో ఉగ్రవాదము ఇవన్నీ వాటికన్ యొక్క పనులే. భూమి మీద ప్రతి ఒక్క హేయమునకు తల్లి రోమన్ క్యాథలిక్ విధానమేనని దేవుడు ఎందుకు చెప్తున్నాడో మీకు ఇప్పుడు తెలుస్తోందా (ప్రకటన గ్రంథము 17:5)?

రెండవ ప్రపంచ యుద్ధము తరువాత.. ఆ యుద్ధము వాటికన్ యొక్క విచారణ అనే సత్యమును చాలా మంది తెలుసుకొన్నారని వాటికన్‌కు తెలుసు. కాబట్టి.. అందరూ వాస్తవమైన దోషి ఎవరో చర్చించకుండా ఉండేలా చేసేందుకు వారు తమ ప్రఖ్యాత దృష్టిమళ్లించే జిత్తులను ఉపయోగించి.. జాన్ బిర్చ్ సొసైటీని తెరచారు. తద్వారా అందరూ కమ్యూనిజం (దీనిని కూడా వాటికన్ పోషిస్తోంది) గురించి ఆలోచిస్తూ చర్చించేలా చేశారు. ఇది వారికి పెద్ద విజయము.

ప్రపంచంలోని ప్రతి ప్రధానమైన ఉగ్రవాద బృందాన్ని కూడా వాటికన్ పోషిస్తుంది. దీనికి కారణం.. ప్రపంచంలోని ప్రభుత్వాలన్నిటినీ తమ ఆధిపత్యంలోకి తెచ్చుకుని లోకాన్ని తమ స్వాధీనంలోకి (పోప్ యొక్క అధికారము) తీసుకునే చర్యల్లో వాటికన్ తలమునకలై ఉండగా.. ప్రజలు దీని గురించి కాకుండా తీవ్రవాదులు ఒడిగడుతున్న అర్థరహిత, మతిభ్రమించిన దారుణముల గురించి ఆలోచించేలా చేయటమే. ఉగ్రవాదుల దారుణాలకు సంబంధించిన వార్తలు వచ్చినపుడు అవి ఎంత దిగ్భ్రాంతికరంగా ఉంటాయంటే.. అమెరికా యొక్క రాజ్యాంగమును కాలదన్నుతున్న, ప్రజల మత స్వేచ్ఛను కాలరాస్తున్న (జైళ్లలో పెట్టడం, స్కూళ్లు, చర్చిలను మూసివేయడం వంటి) వాటికన్ చర్యలకు సంబంధించిన వార్తలకు ప్రాధాన్యం లేకుండా చేస్తాయి. తమ మతము, తమ ప్రభుత్వము ప్రపంచ ఆధిపత్యమును నెలకొల్పాలన్నదే వాటికన్ యొక్క అసలు లక్ష్యం. ఉగ్రవాదం ఎంత ఎక్కువగా మతిలేకుండా, దారుణంగా, అర్థరహితంగా, నిర్హేతుకంగా ఉంటే వారికి అంత మంచిది. వాటికన్ యొక్క బలమైన వార్తా ప్రచారవాహిని కూడా మిమ్మల్ని వీటన్నిటి గురించీ తీరికలేకుండా ఆలోచించేలా చేస్తుంది. ఇప్పుడు వారు ఎలా పనిచేస్తారో బట్టబయలు అయినందున.. తాము మంచివారమని, దైవభక్తి గల వారమని అందరినీ నమ్మించేందుకు, ఇలాంటి ఉగ్రవాదాన్ని తాము ఎన్నడూ ప్రోత్సహించలేదని నమ్మించేందకు.. ఈ ఉగ్రవాదం మొత్తాన్నీ (వారే స్వయంగా సృష్టించినది) ఆపివేయాలంటూ వారు (వారి వార్తా సంస్థలు, మరియు ఇటీవలనే వారితో జత కలిసిన అమెరికా అధ్యక్షుడు) చోదక శక్తిగా త్వరలో ఒక ప్రచారాన్ని తీసుకువస్తారు. (లెబనాన్లో నిర్బంధితుల విడుదలకై టెర్రీ వెయిట్ చర్చలు జరపటం వంటిది.)

ఒక క్రైస్తవునివలె నటిస్తున్న జిమ్ జోన్స్ అనే రోమన్ క్యాథలిక్ జెస్యూట్ డీకన్‌ను వాటికన్ బలిచేసింది (విష పానీయంతో ఆత్మహత్య వలన కాదు), అతడిని, అతడి సహచరులను హత్య చేసింది. ఈ హత్యకు అమాయకులైన క్రైస్తవుల కూడికలపైన ప్రపంచానికి అనుమానం కలిగేలా చేయటం వాటికన్ లక్ష్యం.[13]

> **"ఈ ఆరు విషయములు యెహోవాకు అసహ్యములు — అవును, ఏడును ఆయనకు హేయములు — అహంకార దృష్టియు, కల్లలాడు నాలుకయు, నిరపరాధులను చంపు చేతులును, దుర్యోచనలు యోచించు హృదయము, కీడుచేయుటకు త్వరపడి పరుగెత్తు పాదములును, లేనివాటిని పలుకు అబద్ధ సాక్షియు, అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడును"** (సామెతలు 6:16-19). **(సాతాను సంబంధమైన ఈ వాటికన్ క్రియలన్నియు దేవుడు ద్వేషించుచున్నారు.)**

వాటికన్ నియంత్రణలోనున్న అమెరికా కస్టమ్స్ మరియు ఇమ్మిగ్రేషన్ వారి నుండి థర్డ్ డిగ్రీ (తనిఖీలు, నిఘా మొదలగునవి)కి లోనుకాకుండా ఈ దేశం నుండి బయటపడలేమని మీరు ఎప్పుడైనా గమనించారా? కానీ 1960 దశకంలో జెస్యూట్ వాటికన్ చేత శిక్షణ పొందిన తిమోతీ లియరీ[14] మన దేశ యవ్వనస్తులను మాదకద్రవ్యములకు బానిసలుగా మారునట్లు నడిపించినప్పుడు.. మాఫియా ద్వారా మన దేశంలోకి వందలు, వేల కిలోల మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలు ప్రవేశించాయి. ఈ ఇమ్మిగ్రేషన్ మరియు కస్టమ్స్ వారు ఇప్పటిలా తనఖీలు చేస్తున్నట్లు నాడు తనిఖీలు చేసి వాటిని పట్టుకోలేకపోయినట్లు కనిపిస్తుంది. వాస్తవానికి ఈ మాఫియా తన చట్టవ్యతిరేక, అక్రమ పద్ధతుల్లోని ఆర్జనల (తన బ్లాక్ మార్కెట్ సొమ్ము) లావాదేవీలన్నీ వాటికన్ ద్వారానే నిర్వహిస్తుంది. **"అమెరికా దిగంతంపై నల్లటి కారుమేఘం ఆవరించివుండటం నాకు కనిపిస్తోంది. ఆ కారుమేఘం రోమ్ నుంచి వస్తోంది"**[15] అని అధ్యక్షుడు అబ్రహాం లింకన్ చెప్పింది బహుశా ఇందుకే కావచ్చు.

ఈ అవినీతికి, ఈ రక్తపాతము అంతటికి కారణమైన అంత్యక్రీస్తు గురించి పరిశుద్ధ గ్రంథము ఏం చెప్తున్నదో చూడండి:

> **"మరియు ఆ స్త్రీ (వాటికన్) పరిశుద్ధుల రక్తముచేతను యేసు యొక్క హతసాక్షుల రక్తము చేతను మత్తిల్లియుండుట చూచితిని: నేను దానిని చూచి బహుగా ఆశ్చర్యపడితిని"** (ప్రకటన గ్రంథము 17:6).
>
> **"అది — నేను రాణినిగా కూర్చుండుదానను, నేను విధవరాలను కాను, దుఃఖము చూడనే చూడనని తన మనస్సులో అనుకొనెను గనుక, అది తన్నుతాను ఎంతగా గొప్ప చేసికొని సుఖభోగములను అనుభవించెనో అంతగా వేదనను దుఃఖమును దానికి కలుగజేయుడి"** (ప్రకటన గ్రంథము 18:7).
>
> **"వీరు (ప్రభుత్వములు) ఏకాభిప్రాయము గలవారై తమ బలమును అధికారమును ఆ మృగమునకు అప్పగింతురు," అదే సాతానుయొక్క అధికారముతో ఒకే లోకపు ప్రభుత్వము, రాష్ట్రము మరియు సమాఖ్య, పౌర సామాజిక ప్రభుత్వపు సంస్థలు ఏర్పడి ఆ అధికారమును అంత్యక్రీస్తుకు అప్పగించి వానియొక్క ఆజ్ఞలను పాటింతురు** (ప్రకటన గ్రంథము 17:13).

కాలము చరమదశకు చేరుకున్నపుడు యేసు తిరిగి భూమి మీదకు వచ్చుటకు ముందు పరిశుద్ధ గ్రంథములోని ప్రకటన గ్రంథములో పేర్కొన్న చాలా చివరి సూచనలలోనివి ఇవన్నీ.

దేవుడు లోకమును నీటితోను,[16] సొదొమ, గొమొఱ్ఱాలను అగ్నితోను గంధకముతోను[17] నాశనము చేసెను. ఈ రెండు సందర్భాలలో, రాబోయే నాశనమును గురించి ప్రకటించటానికి దేవుడు దూతలను ముందుగానే పంపించెను. ఈ రోజున ఆయనయొక్క అపరిమితమైన కనికరము చొప్పున ప్రతి రోమన్ క్యాథలిక్ వారిని దేవుడు హెచ్చరిస్తున్నాడు, **"నా ప్రజలారా మీరు దాని పాపములలో పాలివారు కాకుండునట్లును, దాని తెగుళ్లలో ఏదియు మీకు ప్రాప్తింపకుండునట్లును దానిని విడిచి బయటకు రండి"** (ప్రకటన గ్రంథము 18:4). మీరు దేవుని ప్రజలలో ఒకరైయుంటే, నిత్యజీవముకై జీవమిచ్చు ఆత్మ మిమ్మును త్వరపెట్టినట్లయితే, దాని నుండి బయటకు వచ్చునట్లు మీరు దేవుని వాక్యమునకు లోబడుడి. ఎందుకనగా అలాగు చెయ్యకపోతే అది అవిధేయతే అవును. అవిధేయత అనునది మంత్రవిద్యతో సమానము.[18]

ఐఆర్‌యస్, ఓషా, మరియు యుయస్ లేబర్ డిపార్టుమెంటు వాటితో పాటు కార్మిక సంఘాల వంటి అనేకమైన వాటికన్ రాష్ట్ర మరియు ఫెడరల్ ప్రభుత్వ సంస్థలు.. వందలమంది వ్యాపారస్తులను, పరిశ్రమలవారిని పీడించి, వత్తిడిచేసి దివాళా తీయించి దాదాపు వారిని వ్యాపారములను మానివేయునట్లుచేసి, మన దేశపు ఆర్థిక వెన్నెముకను ఘోరంగా నాశనముచేసెను.[19] దీనిమూలంగా లక్షల మంది అమెరికన్లకు పనిలేకుండా చేసి ఆకలిబాధల్లోకి నెట్టివేసింది. మరొకప్రక్క వాటికన్ సంస్థలను ఎటువంటి వేధింపులకు గురిచేయరు. పైగా అవి మరింతగా అభివృద్ధి చెందుతూ కళకళలాడుతుంటాయి. కారణం.. ప్రభుత్వ సంస్థలను నడిపించేది వాటికన్ సంస్థలే.

అంత్యక్రీస్తును నరకంలో త్రోయునప్పుడు వానిని గురించి దేవుడు ఏం చెప్తున్నారో చూడండి:

> "నిన్ను చూచువారు నిన్ను నిదానించి చూచుచు ఇట్లు తలపోయుదురు: భూమిని కంపింపచేసి రాజ్యములను వణకించినవాడు (అంత్యక్రీస్తు) ఇతడేనా, లోకమును అడవిగా చేసి దాని పట్టణములను పాడుచేసినవాడు ఇతడేనా?" (యెషయా 14:16-17).

## వాటికన్ బానిస కార్మిక శిబిరాలకు యు ఎస్ ఫెడరల్ సంస్థల ఆమోదం

వాటికన్‌కున్న అనేకమైన కోట్ల విలువజేసే సంస్థలలో వారి మత్తుపానీయముల బానిస కార్మిక శిబిరాలు ఒకటి మాత్రమే. వాటికి ఎటువంటి కార్మిక సమస్యలు లేవు. ఎందుకంటే వారు చట్టవిరుద్ధంగా ఉచిత కార్మికులను (వేలాది మంది రోమన్ క్యాథలిక్ సన్యాసులను)

**10** *Information Please Almanac* (ఇన్ఫర్మేషన్ ప్లీజ్ ఆల్మనాక్), 1982, 98 పేజీ **11** *Smokescreens* (పొగ తెరలు), జాక్ చిక్, 19 పేజీ **12** *Smokescreens* (పొగ తెరలు) జాక్ చిక్, 35 పేజీ **13** *Double Cross* (డబుల్ క్రాస్), చిక్ పబ్లికేషన్స్ **14** PBS Late Night Interview with Timothy Leary (విత్ తిమోతీ లియరీతో పిబియస్ లేట్ నైట్ ఇంటర్వ్యూ), జులై 1983 **15** *50 Years in the "Church" of Rome* (రోమా చర్చిలో 50 సంవత్సరాలు), చార్లెస్ చినికీ, 510 పేజీ, (1886 నాటి ప్రచురణ అసలు ప్రతి, పిడిఎఫ్ లభించును — పిడిఎఫ్ 369 పేజీ) **16** ఆదికాండము అధ్యా. 6-7 **17** ఆదికాండము 19:24-25 **18** 1 సమూయేలు 15:23 **19** *The Vatican Billions* (వాటికన్ కోట్లు), ఆవ్రో మన్‌హట్టన్, 214-215 పేజీలు

ఉపయోగించుకుంటారు. ఇతరులెవరూ ఇదే విధమైన ప్రత్యేక హక్కులు.. మన తండ్రి అయిన దేవునికి, మన రక్షకుడు, ప్రభువైన యేసు క్రీస్తుకు మన శ్రమను స్వచ్ఛందముగా అర్పించుటకు ఈ ఫెడరల్ ప్రభుత్వపు సంస్థలు అనుమతించవు. ఎందుకనగా మనమంతా అన్యమతావలంబీకులము (రోమన్ క్యాథలిక్ వారము కాదు) గనుక. అవును, వారి వ్యాపారాలలో – క్రిస్టియన్ బ్రదర్స్,[20] లా సెల్లే, బెనెడిక్టిన్ లిక్కర్, వైన్ డిస్టిలరీలు (బానిస కార్మిక శిబిరాలు) నాపా వ్యాలీ, కాలిఫోర్నియా నుంచి న్యూయార్క్ రాష్ట్రం వరకూ గల అనేక ఇతర సంస్థల్లో ఎటువంటి అవాంతరము కానీ వేధింపులు కానీ లేకుండా ఉచిత కార్మికులను వినియోగించుకొనుచూ వర్థిల్లుచున్నవి.

చర్చిని – రాజ్యాన్ని విడదీసే రాజ్యాంగ విభజన రేఖను వాటికన్ ఆధీనంలోని ఐఆర్‌యస్ మరియు అమెరికా లేబర్ డిపార్టుమెంట్ ఇప్పుడు అన్ని విధములుగా అతిక్రమిస్తూ ఉన్నాయి. పరిశుద్ధ గ్రంథమును నమ్మే చర్చిలను, పాఠశాలలను నాశనముచేయుటకు ప్రయత్నిస్తూ ఉన్నాయి. వాటి పన్నుమినహాయింపు హోదాను తొలగించటం అందులో ఒకటి. అయితే.. ఈ అమెరికా వ్యతిరేక, అమెరికా రాజ్యాంగ వ్యతిరేకమైన సంస్థ (ఐఆర్‌యస్).. అమెరికాలోనున్న అన్ని కమ్యూనిస్టు సంస్థలకు ఇంటర్నల్ రెవెన్యూ కోడ్ 501(సి)3 ప్రకారం మినహాయింపు హోదాను ఇచ్చింది. వారి నుంచి ఈ హోదాను తొలగించేందుకు వారు ఎన్నడూ ప్రయత్నించలేదు.[21] రోమన్ క్యాథలిక్ తెగ మరియు వారికి అనుబంధముగ నున్న (ఏక ప్రపంచ చర్చి) వారు మాత్రమే.. అమెరికాలో ఆస్తి పన్ను కానీ, వారి కోట్లాది డాలర్ల వ్యాపారములపై పన్ను కానీ చెల్లించాల్సిన అవసరం లేని ఏకైక మత సంస్థలుగా ఉండునట్లు రోమ్ యొక్క వసూళ్ల సంస్థ (ఐఆర్‌యస్) చూసుకుంది.[22] ఇది ఇంటర్నల్ రెవెన్యూ కోడ్ లోని సెక్షన్ 892 ప్రకారం చేసారు. ప్రతి సంవత్సరము తమ పాఠశాలల కోసం కోట్లాది డాలర్ల ఫెడరల్ సాయాన్ని పొందుతున్న మతము వాటికన్ ఒక్కటే.[23] ఇది మీరు కట్టే పన్ను డబ్బు నుండి వెళ్తుంది. **"తోటి రోమన్ క్యాథలిక్కులుగా మనం మాత్రమే ఉండాలి"** మరియు **"అన్యమతావలంబీకులను మనం ఓడించి తీరాలి"** అని ఆర్చ్ బిషప్ గిల్రాయ్ చెప్పినట్లే జరుగుతోంది.

రష్యా ఆర్థడాక్స్ చర్చిలను నాశనము చేయడానికి వాటికన్ కమ్యూనిస్టు పార్టీ సహాయమును తీసుకుంది. యూదులను, వారి సమాజ మందిరములను నాశనము చేయడానికి నాజీ పార్టీ సహాయమును తీసుకుంది. (ఎందుకంటే తాము తప్ప మిగతావారందరు "అన్యమతావలంబీకులు" – రోమన్ క్యాథలిక్కులు కానివారు అని వాటికన్ చెప్తుంది.)

## ఐఆర్‌యస్ – రోమన్ తెగ యొక్క వసూళ్ల సంస్థ

రోమన్ క్యాథలిక్ జెస్యూట్లు ఇల్యూమినటి మరియు అజెంటూర్ అను అంతర్జాతీయ బ్యాంకింగ్ విధానమును[24] ప్రారంభించారు (పైగా దీనికి యూదులను నిందించారు). "డబ్బు సంచులు చేతిలోనున్నవాడే రాజ్యములను ఏలును" అన్నది రోమ్ యొక్క సిద్ధాంతం. ప్రపంచము నుంచి భిన్నమతావలంబికులను (రోమన్ క్యాథలిక్ కాని వారిని) నిర్మూలించడానికి అన్నియుద్ధాలనూ (విచారణలు) వాటికన్ ప్రారంభించింది. ఆ యుద్ధాలలో పోరాడటానికి ఆయా దేశాలకు కావలసిన డబ్బును తన బ్యాంకుల నుంచే అప్పులుగా ఇచ్చింది. ఈ తెగ యొక్క వసూళ్ల సంస్థను మనం మన దేశంలోకి అవివేకంగా అనుమతించాం (ఐఆర్‌యస్ – రోమ్ కు మాత్రమే జవాబు చెప్తుంది.)

పరిశుద్ధ గ్రంథములోని దేవుని న్యాయవిధుల ప్రకారము, చెల్లించలేని ఋణములను ప్రతి యాభై సంవత్సరాలకు తొలగించాలి (ఇదొక ఊరట). దీనిని హితవత్సరము అని అందురు (లేవీకాండము 25:10). మతసంబంధమైన రోమను మరణ, బానిస చట్టమును చెత్తబుట్టలో పడవేసి దేవుని యొక్క మరియు ఆయన కుమారుడైన క్రీస్తు యేసు యొక్క న్యాయవిధులకు తిరిగి వెళ్లుదముగాక. మనం తొలగించుకుందాం (హితవత్సరము). మనలను బాధించేందుకు, ఆర్థిక సంబంధమైన బానిసత్వములోనికి తీసుకొనివెళ్లేందుకు సాతాను (రోమన్ క్యాథలిక్ తెగ) ఈ అప్పులన్నిటినీ ఉసిగొల్పింది. ఈ యుద్ధాలను మనము ప్రారంభించలేదు, మనకు ఈ యుద్ధాలు అక్కరలేదు, మనము ఆ డబ్బును అప్పుగా తీసుకోలేదు. కాబట్టి మనం ఎందుకు బాధలు పడాలి? లోకాన్ని ఒకే ప్రపంచ ప్రభుత్వములోనికి, చర్చిలోనికి, మీడియాలోనికి మార్చడానికి ఉద్దేశించిన ఈ యుద్ధాలన్నీ కూడా రోమన్ క్యాథలిక్ విచారణలే.[25]

వాంకూవర్లో జరిగిన ఏక-ప్రపంచ చర్చి మహాసభకు మన వాలంటీర్లు కొంతమంది వెళ్లినపుడు.. అక్కడ పురుష స్వలింగ సంపర్కాన్ని సమర్థిస్తూ ఉన్న కుటీరాలు, సాహిత్యం; మంత్రతంత్రములను సమర్థిస్తూ ఉన్న కుటీరాలు, సాహిత్యం; త్రాగుబోతుతనము, సంపూర్ణ భక్తిహీనతను చూచి దిగ్భ్రాంతి చెందారు. ఈ "విశ్వవ్యాపితమైన" ప్రపంచంలోని అతి పెద్ద తెగ, జాతి పెంచిపోషిస్తున్నది వీటిని. మనం చెడు నుండి వేరు పరచబడి మంచితో ప్రత్యేకించబడి ఉండాలని చెప్పే దేవుని సత్య వాక్యమును ప్రకటించు వారెవరైనా, ఈ సాతాను సంబంధీకులు ఒక మతసంబంధమైన తెగ లేక జాతి అని పిలుస్తారు.[26] కానీ వారు ఈ ఏకప్రపంచ సంస్థను, ఆ తెగ నాయకుడైన పోపును ఆరాధిస్తారు.

**"ఏది దేవుడనబడునో, ఏది పూజింపబడునో, దానినంతటిని ఎదిరించుచు, దానికంతటిపైగా వాడు తన్ను తానే హెచ్చించుకొనుచు, తాను దేవుడనని (లేక త్వరగా పోపుగా వచ్చునని) తన్ను కనుపరచుకొనుచు, దేవుని ఆలయములో (యేరూషలేములో) (త్వరలో) కూర్చుండును"** (2 థెస్సలొనీకయులకు 2:4).

**"వాని రాక అబద్ధ విషయమైన సమస్త బలముతోను, నానావిధములైన సూచక క్రియలతోను, మహత్కార్యములతోను, దుర్నీతిని పుట్టించు సమస్త మోసముతోను, నశించుచున్నవారిలో సాతాను కనుపరచు బలమును అనుసరించియుండును"** (2 థెస్సలొనీకయులకు 2:9-10).

వారు మోకరిల్లి అతని ఉంగరమును మరియు పాదములను ముద్దుపెట్టుకొని[27] "పరిశుద్ధుడైన తండ్రీ" అని పిలిచెదరు. ఇది పరిశుద్ధ గ్రంథమునందు నిషిద్ధపరచబడినది.[28] అతని యొక్క ప్రతి కోరికకు వారు లోబడుదురు. పరిశుద్ధాత్మలో నడుచుకొనుచు దేవుని యొక్క ప్రతి ఆజ్ఞకు లోబడుచున్న మనలను ఒక తెగగా పిలుచుచు వారు బహుశా క్షమాపణ లేని పాపమునకు పాల్పడుతున్నారు. పరిశుద్ధాత్మను దూషించటను ఈ లోకమందైనను, రాబోవు లోకమందైనను క్షమింపరాని నేరము (మత్తయి సువార్త 12:31-32). కానీ సాతాను లెక్కచెయ్యడు. ఎందుకంటే అతడు ఇదివరకే పరిశుద్ధాత్మను దూషించివుండెను.

## మృగము యొక్క గుర్తు

నీవుకూడ తనతో నిత్య నరకంలో గడపాలన్నది సాతాను కోరిక.[29] నీవు ఇలా చేయడానికి అతడు తన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ద్వారా ఏం చేశాడో, ఏం యుక్తించాడో చూడండి. నీవు అమ్మటానికి కానీ, కొనటానికి కానీ అనుమతించటానికి నీ చేతిమీద లేదా నీ నుదుటి మీద ఒక గుర్తు వేయించుకోవటం తప్పనిసరిగా చేస్తూ ప్రభుత్వం ఒక చట్టం రూపొందించేలా చేశాడు (ఇది అగోచరంగా లేజరు కిరణాల ద్వారా చేయవచ్చు). దేవుడు ఈ గుర్తును "మృగము యొక్క గుర్తు" అని అన్నారు (ప్రకటన గ్రంథము 19:20). దీనిని వాటికన్ "శాంతి, ప్రేమ, ఐక్యత, సహవాస" మొదలగు చక్కటి పేర్లతో పిలుస్తుంది. ఈ గుర్తును మనం వేయించుకున్నట్లయితే మనం నరకానికి వెళ్తామని దేవుడు చెప్తున్నాడు (ప్రకటన గ్రంథము 14:9-11).

మనం గనుక ఈ గుర్తును వేయించుకోకపోతే మనము బహిష్కరణకు గురవుతామని (అమ్మలేము, కొనలేము అని) సూపర్ బాస్ అయిన పోప్ మరియు అతడి ఫెడరల్, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు చెప్తాయి. సినాయి ఎడారిలో హెబ్రీ బిడ్డలను నలభై సంవత్సరాలు పోషించినట్లు నన్ను పోషించుటకు నేను దేవునియందు నమ్మిక ఉంచాను. పోపును, అతని ప్రభుత్వ సంస్థల గుర్తును వేయించుకొనుటకు ఎదిరించి తనను నమ్మకముగా వెంబడించు వారికి దేవుడు అద్భుతములను మరల చేయును.

అధ్యక్షుడైన రీగన్ కూడా ప్రపంచంలోని ఇతర నాయకులవలె వాటికన్ యొక్క జిత్తులకు మోసపోయినవాడే. అతను అకస్మాత్తుగా తీసుకున్న నిర్ణయముతో యుయస్ రాయబారిని పెద్ద రోమ్ వ్యభిచార గృహమునకు – (వాటికన్) (ఈ తెగ యొక్క గృహ కార్యాలయము మరియు సాధారణ ప్రధాన కార్యాలయము) పంపించుటను బట్టి ఈ విషయం స్పష్టమగుచున్నది.

అధ్యక్షా, జెస్యూట్ శిక్షణ పొందిన, ఏక ప్రపంచపు చర్చి మినిస్టర్ల చుట్టూ మీరు మరీ ఎక్కువగా తిరుగుతున్నారు. వారు మీకు చాలా చెడు సలహాలు ఇస్తున్నారు. మీరు ఈ తెగలో భాగంగా మారేలా చేస్తున్నది.. వాటికన్ వారి యొక్క ధనము మరియు వాటికన్

---

**20** *The Vatican Billions* (వాటికన్ కోట్లు), ఆవ్రో మన్‌హట్టన్, 182 పేజీ **21** 1987 వరకూ కమ్యూనిస్టు సంస్థలన్నిటికీ పన్ను రాయితీ ఇవ్వబడింది. ఇప్పుడు నేను రాసినదానినిబట్టి కమ్యూనిస్టు సంస్థలన్నిటికీ పన్ను రాయితీని తొలగించారు. అయినా.. రిపబ్లికన్లు మరియు డెమోక్రాట్ల ముసుగులో వాటికన్ కమ్యూనిస్టులు ప్రభుత్వంలోనికి ఎంతగా చొచ్చుకుపోయారంటే.. వారికి ఇక ఎంత మాత్రమూ పన్ను రాయితీ అక్కరలేదు. ఇక వారి "బూటకపు ధార్మిక" బృందాలకు ప్రభుత్వం ఇచ్చు నిధుల గురించి, క్యాథలిక్ స్కూళ్లు మరియు ఉన్నతవర్గానికి చెందిన క్యాథలిక్ కమ్యూనిస్టు సంస్థలకు ఇచ్చు కోట్లాది డాలర్ల ప్రభుత్వ నిధుల గురించి చెప్పనవసరం లేదు. **22** *Vatican USA* (వాటికన్ యుయస్‌ఏ), నినో లోబెల్లో, 87 పేజీ **23** *Vatican USA* (వాటికన్ యుయస్‌ఏ), నినో లోబెల్లో, 79 పేజీ **24** *Vatican USA* (వాటికన్ యుయస్‌ఏ), నినో లోబెల్లో, 45-47 పేజీ **25** దానియేలు అధ్యా. 7, 8:23-25, 2 థెస్సలొనీకయులకు 2:3-12, ప్రకటన గ్రంథము 12:12-17, అధ్యా. 13, 14:8-11, 15:2, 16:13-14, 16, 19, అధ్యా. 17, 18, 19:1-3, 11-21, 20:1-4, 7-10 **26** కీర్తనలు 97:10, రోమీయులకు 12:9, 1 కొరింథీయులకు 10:21, 2 కొరింథీయులకు 6:14-18, ఎఫెసీయులకు 5:3-12, యాకోబు 4:4, 1 యోహాను 1:5-6 **27** *The Crisis of Church and State 1050-1300* (చర్చి మరియు ప్రభుత్వం యొక్క క్లిష్ట పరిస్థితి 1050-1300), బ్రైన్ టయెర్నీ, ప్రెంటిస్ హాల్, 49 పేజీ **28** మత్తయి సువార్త 23:9 **29** 1 పేతురు 5:8, ప్రకటన గ్రంథము 12:11-12

యొక్క పెద్ద అండేనా? మీరు డబ్బు కొరకు, తాత్కాలికమైన అధికారము కొరకు వారితో చేరుట ద్వారా మీ యొక్క నిత్యాత్మను, మన దేశమును అంత్యక్రీస్తుకు అమ్మివేయుదురా?

“ఒకడు లోకమంతటిని సంపాదించుకొని తన (నిత్యమైన) ఆత్మను పోగొట్టుకొనిన యెడల వానికి ఏమి ప్రయోజనము?” (మార్కు సువార్త 8:36) అని ప్రభువు అడుగుచున్నారు. నీ వైఖరి ప్రభువునకు, ప్రజలకు తెలియునట్లుగా నిన్ను నీవు మార్చుకుని, నీ నిర్ణయము తప్పు అని బహిరంగముగా ఒప్పుకొని, దానిని సరిచేసుకుని, తిన్నగా ఉన్నట్లయితే సరి. లేనట్లయితే నీవు చేసిన ఈ పనికి సజీవుడైన దేవుని వద్ద నీవు పెద్ద కష్టములో చిక్కుకున్నావు.

అధ్యక్షా, నేను మీకు ఈ సంగతులను యేసు నామములో గౌరవప్రదముగా తెలియపరచుచున్నాను. మనము అంత్య కాలములో నున్నాము. మరి ఇంక రాజకీయుల దినములు సమాప్తమైనవి. మనలో ఏమున్నదో ప్రజలందరికి మనము తెలియపరచవలసి ఉన్నది. గద్దింపును అంగీకరించనివాడు పశుప్రాయుడు అని పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నది (సామెతలు 12:1). అధ్యక్షా, మరియు ఈ లోకమునందలి అధ్యక్షులు మరియు రాజులారా.. మనందరికీ న్యాయతీర్పు ఉన్నది. మరియు అది చాలా త్వరగా రానున్నదని నేను నమ్ముచున్నాను.

## నిజమైన ఇశ్రాయేలీయుడు దేవుని నమ్మును

నేను వేదాంత పాఠశాల నుండి వచ్చిన వ్యక్తిని కాను. నేను నిజమైన ఇశ్రాయేలీయుడను. యేసు రక్తములో కడుగబడినవాడను. పరిశుద్ధాత్మతో నింపబడినవాడను. మరియు యేసు సిలువ వేయబడి తిరిగిలేచి సజీవుడై తిరిగి త్వరలో ఈ భూమిమీదకు రానైయున్నాడని ప్రకటించుటకు దేవుని చేత పంపబడినవాడను.[30] దీనిని ప్రకటించుటకు పరలోకము నుండి నాకు పూర్తి అధికారము ఇవ్వబడినది.

ఒక నిజమైన ఇశ్రాయేలీయుడు ఎవరంటే వాడు దేవుని నమ్మినవాడు. పాతనిబంధన లేఖనములలో మెస్సయ్య గురించి చెప్పిన 300కు పైగా ప్రవచనాలను తిరస్కరించుట ద్వారా చాలా మంది యూదులు దేవుని నమ్మరు. కొంత మంది ఇశ్రాయేలీయులు ఈ తెగకు (రోమన్ క్యాథలిక్ మతం) మారిపోయారు. వీరిని యూదు బోధకులుగా మార్చాలని వాటికన్ కోరిక. ఎందుకంటే వారిని ఇశ్రాయేలు పార్లమెంటులో గూఢచారులుగా పెట్టడానికి. వీరిలో కొంత మంది రోమన్ జెస్యూట్ యూదు బోధకులు అక్కడ గూఢచారులుగా ఉన్నారు.

రెండవ ప్రపంచ యుద్ధములో వాటికన్ బలమైన నియంత్రణలోనున్న దేశము పోలండ్. యూదులను వాటికన్ అంతగా ప్రేమిస్తున్నట్లయితే — అప్పుడు, ఇప్పుడు కూడా — యూదులలో అత్యధికుల ఊచకోత పోలండ్లోనే జరిగేందుకు అది ఎందుకు అనుమతించింది? యూదులకు వ్యతిరేకముగానున్న “సియోను పెద్దల ఒడంబడిక పత్రాన్ని” ఎందుకు రూపొందించింది? ఆ పత్రము ద్వారా.. ప్రపంచ పాలనాధికారము కావాలన్న వాటికన్ కాంక్షలు యూదులమైన మాకు ఆపాదిస్తూ ఎందుకు నిందించింది? వాటికన్ అంతర్జాతీయ బ్యాంకర్లు, ఇల్యూమినటి మరియు ఏజెంటర్ల కుతంత్రాలను యూదులమైన మా మీద ఎందుకు నిందమోపింది?[31] ఈ యూదు వ్యతిరేక, రోమన్ క్యాథలిక్ తెగ యూదులను అంతగా ప్రేమిస్తున్నట్లయితే.. ఇశ్రాయేలు పార్లమెంటులో యూదు బోధకుల ముసుగులో వాటికన్ గూఢచారులను ఎందుకు నియమించింది? దేవుడు ఇలా చెప్తున్నాడు:

**“ఓ నా ప్రజలారా, మీ నాయకులు మిమ్ము త్రోవ తప్పించువారు” (యెషయా 3:12).**

మెస్సయ్య రెండవ రాకడ సమయం ఇప్పుడే. కాబట్టి మారుమనసునొందుము. లేక నశించిపోవుదువు.[32] అనగా మెస్సయ్యను ఆయన పాపప్రాయశ్చిత్తమును అంగీకరించుము. అది నీ పాపములకై ఆయన చిందించిన రక్తము.[33] లేకపోతే నశించుదువు. అనగా.. నీవు అంగీకరించకపోతే నరకానికి వెళ్లుదువు.[34]

అంత్యక్రీస్తుతోను, వాడి యొక్క తెగతోను సంబంధము కలిగియుండి, వాడిని హెచ్చిస్తూ.. “వేషధారణతో అబద్ధములాడుచు కాలుతున్న ఇనుముతో వాతవేయబడిన మనస్సాక్షిగలవారై” (1 తిమోతికి 4:2) లక్షల మంది ప్రజలను నరకానికి నడిపిస్తున్న అనేకమంది మతనాయకులున్నారు. కొంతమంది జెస్యూట్ మత ఆచారులుగా క్రైస్తవులవలె నటిస్తున్నారు. వారు తమ అనుచరులలో అమాయకులు, నిజం తెలియని వారిని సాతాను యొక్క సార్వత్రిక సంఘములోనికి నడిపించుచున్నారు. అందుకు గాను వారికి రోమ్ నుంచి పెద్ద మొత్తములో బహుమానములు అందుతున్నవి. ఇలా అమాయకముగా వచ్చిన ప్రజలను క్రైస్తవ సహవాసము, సోదరభావము, శాంతి, ఆకర్షణ మరియు ప్రేమ పేరిట భవిష్యత్తులో మృగము యొక్క గుర్తును[35] వేయించుటకు సాతాను యొక్క సార్వత్రిక సంఘము ప్రణాళిక. ప్రజలు ఈ వాటికన్ తెగలోనికి సులభంగా నడిపింపబడుతున్నారు. వారు తాము సరియైనదే చేస్తున్నామని నమ్ముతున్నారు. **“ఎందుకనగా వారు రక్షించబడుటకు వారు పొందినది సత్యము యొక్క ప్రేమ కాదు”** (దేవుని వాక్యమును ఖచ్చితంగా అనుసరించలేదు). **“ఇందుచేత సత్యమును నమ్మక దుర్నీతియందు (అంత్యక్రీస్తు యొక్క పూర్తిస్థాయి వ్యవస్థ) అభిలాష గల వారందరును శిక్షావిధి పొందుటకై అబద్ధమును నమ్మునట్లు మోసముచేయు శక్తిని దేవుడు వారికి పంపుచున్నాడు” (2 థెస్సలొనీకయులకు 2:3-12).**

ఈ బూటకపు నాయకులు రోమన్ క్యాథలిక్ డబ్బును, రాజకీయ సంబంధాలను ప్రేమిస్తారు. ఇది వారిని జాతీయ, అంతర్జాతీయ టెలివిజన్లలో చూపుతుంది. ఇది వారు తమ కొరకు, తమ పేర్లతోను క్రైస్తవ సహవాసముల పేరుతో టెలివిజన్ నెట్ వర్కులు, యూనివర్సిటీలు, గ్రామములు, ఇంకా అనేకమైన వ్యర్థ వ్యాపార సంస్థల తాత్కాలిక చిన్న సామ్రాజ్యములు నిర్మించుకునేందుకు సాయపడుతుంది. దేవుడు ఇలా సెలవిస్తున్నారు:

**“అబద్ధములాడి ధనము సంపాదించుకొనినచో లాభము లేదు. అట్టి పనికి పూనుకొనువాడు చావు కోరలలో చిక్కుకొనును” (సామెతలు 21:6).**

ఈ నాయకులు పోపు యొక్క అధికారమునకు మద్దతు ఇచ్చి దానిని హెచ్చిస్తారు. వారు తరచుగా రోములో పోపును సందర్శించుదురు. వారి సామాజిక వేడుకలన్నిటిలో రోమన్ క్యాథలిక్ మతాధికారులను కలుపుకొంటారు. తమ టెలివిజన్, మరియు రేడియో ప్రసారములలో వారిని నిస్సిగ్గుగా అనుమతిస్తారు. మన దేశమును అంత్యక్రీస్తు (వాటికన్) చెంతకు నడిపించుటకు అధ్యక్షుడు రీగన్ చేస్తున్న ప్రయత్నాలను ప్రోత్సహిస్తారు. వారిని వాటికన్ ప్రోత్సహిస్తుంది. వారు వాటికన్ను ప్రోత్సహిస్తారు. ఎందుకంటే వారంతా ఒకటే రకం (అబద్ధాలకోరులు). వారిని మీరు సులభంగా చూడగలరు. వారు ఎవరో మీకు తెలియునని నేననుకుంటున్నాను (మీ టెలివిజన్ పెట్టి చూస్తే చాలు).

గుడ్డిగా వెంబడిస్తున్నఅనుచరుల కొరకు ప్రార్థన చెయ్యండి. ఎందుకంటే వారు నిష్ప్రయోజనమైన అబద్ధపు మాటలను నమ్మిరి (యిర్మియా 7:8). వీరిని నడిపించిన ఈ గుడ్డి నాయకుల కొరకు ప్రార్థన చెయ్యండి. ఎందుకంటే వారు “సత్యము మాట్లాడరు: వారు తమ నాలుకలకు అబద్ధములు చెప్పుట నేర్పించిరి” (యిర్మియా 9:5). ఎందుకనగా.. వారిరువురూ గోతిలో పడనున్నారని యేసు చెప్పెను (లూకా సువార్త 6:39). యేసు ఇంకా ఇలా చెప్పెను:

**“అబద్ధీకులందరును అగ్నిగంధకములతో మండు గుండములో (మడుగు) పాలుపొందురు” (ప్రకటన గ్రంథము 21:8), వారు పరలోకం లోనికి ప్రవేశించలేరు, “కుక్కలును, మాంత్రికులును, వ్యభిచారులును, నరహంతకులును, విగ్రహారాధకులును, అబద్ధమును ప్రేమించి జరిగించు ప్రతివాడును వెలుపటనుందురు” (ప్రకటన గ్రంథము 22:15) ఏలయనగా వారు వాడి (సాతాను) వలె నుందురు. వాడు హవ్వను మోసగించి ఇప్పుడు లోకమును మోసగించుచున్నాడు (మరణము అబద్ధముతో ప్రారంభమైనది).**[36]

యేసయ్య ఖడ్గమునేగాని సమాధానమును పంపుటకు రాలేదు (మత్తయి సువార్త 10:34). వెలుగునకు చీకటికి, మంచికి చెడుకు, సత్యముకు అబద్ధముకు, క్రీస్తు శరీరమునకు క్రీస్తువిరోధికి మధ్య గల తేడాను చూపించుటకు ఆయన వచ్చెను. నా గొఱ్ఱెలు నా స్వరము వినును, అన్యుల స్వరము అవి యెరుగవు. అవి నన్ను వెంబడించును, అన్యులను వెంబడించవు అని ఆయన చెప్పెను (యోహాను సువార్త 10:3-5; ప్రకటన గ్రంథము 14:4). నీవు యేసు స్వరమును విందువా లేక పోపు స్వరమును విందువా? నీవు యేసుయొక్క గొఱ్ఱెవా లేక క్రీస్తువిరోధి మేకవా?[37] నీవు అబద్ధములను వినగోరుదువా లేక సత్యమునా (దేవుని వాక్యము)?

మీలో అనేకమంది ఈ క్రీస్తువిరోధి సంస్థలకు దశమభాగమునిచ్చి వారికి మద్దతునిచ్చారు. క్రీస్తు పక్షంగా ఉండండి, క్రీస్తువిరోధి పక్షముగా ఉండవద్దు. అలాకాక అబద్ధము పక్షముగా నుండినందుకు వాడితో పాటు మీరు అదే నరకానికి వెళ్లెదరు. వాటికన్ రహస్య ఏజెంట్లు క్రైస్తవులవలె మారువేషము వేసుకొని యెరూషలేములో క్రీస్తువిరోధికి గుడి (సలోమోను దేవాలయము) కట్టుటకు డబ్బు సంపాదించుటకు రకరకములైన ప్రొటెస్టెం-

**30** మత్తయి సువార్త 10:7-8, 28:18-20, మార్కు సువార్త 16:15-20, లూకా సువార్త 24:46-48, అపొస్తలుల కార్యములు 1:8-11, 10:38-43, 1 కొరింథీయులకు 1:17-24, 2:1-5, 9:16-17, కొలస్సయులకు 1:25-29, 2 తిమోతికి 4:1-2 **31** *A History of the World* (ప్రపంచం యొక్క చరిత్ర), హూజ్ థామస్, హార్పర్-రో, 498 పేజీ; *Germany 1866-1945* (జెర్మనీ 1866-1945), జి. క్రైగ్, ఆక్స్‌ఫర్డ్, 84 పేజీ **32** యోవేలు 2:28-32, మత్తయి సువార్త 24:3-51, లూకా సువార్త 21:7-36, 2 తిమోతికి 3:1-5, 1 పేతురు 4:7, ప్రకటన గ్రంథము 6:12-17, 14:6 **33** మత్తయి సువార్త 26:28, రోమీయులకు 3:22-26, 5:8-21, కొలస్సయులకు 1:13-14, 20-23, హెబ్రీయులకు 9:11-14, 10:5-17 **34** సామెతలు 15:24, మత్తయి సువార్త 3:12, 13:24-30, 37-43, 47-50, 22:13-14, 24:42-44, 48-51, లూకా సువార్త 3:17, 6:19-31, 13:26-28, ప్రకటన గ్రంథము 20:11-15 **35** ప్రకటన గ్రంథము 13:15-18, 14:8-11, 15:2, 16:1-2, 19:20, 20:4 **36** ఆదికాండము 3:4-5 **37** మత్తయి సువార్త 25:31-46, యోహాను సువార్త 10:1-16, 26-28

టు చర్చిలకు వెళ్తున్నారు. ఇవి తెలియని అమాయకులైన క్రైస్తవులు హవ్వ మోసపోయినట్లు మోసపోవటం భక్తి హీనత్వమే అని యెరుగక, విచక్షణ కలిగియుండక, భక్తికలిగియుండక నిజమైన క్రైస్తవ సంఘములకు వారి దశమభాగములు ఇవ్వకుండా వీరికి ఇస్తున్నారు. **"నా ప్రజలు జ్ఞానము లేకయే నశించిపోవుచున్నారు (నరకానికి వెళ్లుటకు)" అని యేసయ్య చెప్పెను (హోషేయా 4:6).**

దేవుని వాక్యము ప్రకటించినప్పుడు రోమన్ క్యాథలిక్ ప్రతినిధులు ఆగ్రహించారు. వారు "ఈ రోజుల్లో మరియు ఈ కాలంలో కూడా ద్వేషమును గురించి, పక్షపాతము గురించి బోధిస్తున్నారన్నది నమ్మలేము" అంటున్నారు. కానీ ఈ వాటికన్ రాయబారులు వాస్తవముగా ఏం చెప్తున్నారంటే.. వారు నమ్మలేకపోయినప్పటికీ ఈ రోజుల్లో ఈ కాలంలో ఇప్పటికీ దేవుని వాక్యమును, సత్యమును బోధిస్తూ.. సాతాను (వారి) బండారాన్ని బయటపెట్టి దమ్మున్నవారు ఉన్నారు. వాటికన్‌లో కలిసిపోయిన వెనుకకుజారిపోయిన సంఘముల మతశాఖలు "దేవుడుగాని లేక ఆయన కుమారుడైన యేసుక్రీస్తుగాని సాతానుకు ఎదురు సమాధానం చెప్పినట్లు గానీ, ఎదురు సమాధానం చెప్పునట్లుగా తమ పిల్లలకు ఆదేశించినట్లుగానీ పరిశుద్ధ గ్రంథములో ఎక్కడా లేదు" అని అంటాయి. పరిశుద్ధ గ్రంథములో — ఆదికాండము నుండి ప్రకటన వరకు — దేవుడు, ఆయన కుమారుడైన యేసుక్రీస్తు, పితరులు, ప్రవక్తలు, శిష్యులు, మరియు అపోస్తలులు అందరూ.. వారికి ఎప్పుడు అబద్ధ సిద్ధాంతము ఎదురు వచ్చినా ప్రతి విషయంలోనూ సాతానుకు ఎదురు సమాధానం చెప్పారు.[38] మేము రోషంతో ధైర్యంతో సాతానుకు ఎదురు సమాధానం చెప్పి (ప్రతి విషయంలోనూ) సువార్తను కాపాడుకొనుటకు, నిలుపుకొనుటకు ఖడ్గమును (దేవుని వాక్యము) ఉపయోగించుటకు యేసు చేత ఆజ్ఞాపించబడినాము.[39] శోధనకొండ మీద సాతానుతో యేసయ్య తిరిగి ఎలా జవాబు పలికారో అలాగే సాతాను చెప్పు అబద్ధాలకు (దేవుని వాక్యమును తికమకచేసిన దానికి) మేము కూడ తిరిగి బదులివ్వడానికి ఆజ్ఞాపించబడినవారము (మత్తయి సువార్త 4:3-11).

"దేవుని వాక్యమును" ఆ వాక్యమంతటినీ ప్రకటించుమని పరిశుద్ధాత్మతో నిండుకొనిన పౌలు చెప్పెను (2 తిమోతికి 4:2). క్రీస్తువిరోధిని గురించి, అబద్ధ ప్రవక్తలను ఎదురించి జవాబు చెప్పుటలో, గద్దించుటలో, చీవాట్లు పెట్టుటలో లేఖనములను విడిచిపెట్టకుము. సజీవుడైన దేవుని నోటి నుండి వచ్చు ప్రతి మాట ప్రకారము మనము జీవించుదుమని (పరలోకం వెళ్లుదుమని) యేసు చెప్పెను (మత్తయి సువార్త 4:4). అనగా క్రీస్తు విరోధిని గురించిన, అబద్ధ ప్రవక్తల గురించి చెప్పిన మాటలు మొదలగునవి. ఎందుకంటే మనకు సత్యము (సర్వసత్యము, ప్రతి వాక్యము) తెలిసినప్పుడు ఆ సత్యము మనలను విడిపించును (యోహాను సువార్త 8:32) అని యేసు చెప్పెను. కానీ నీవు విడుదల పొందుట క్రీస్తువిరోధికి, అబద్ధ ప్రవక్తలకు ఇష్టం లేదు. ఎందుకంటే వారి యజమానుడు సాతాను కాబట్టి. వాడు మనుష్యులను బంధనములలో ఉంచుటను కోరుచున్నాడు. మనుష్యులు బంధనములలో ఉండుట వారు ఇష్టపడనప్పుడు, దేవుని వాక్యమంతా (అది నిన్ను సాతాను నుండి విడిపించును) ప్రకటించుచున్నప్పుడు వారు అంతగా కోపగించుకొనుట ఎందుకు? వారు సాతాను పక్షముగ నున్నవారు కాకపోతే మరియెందుకు దేవుని వాక్య ప్రకటన చెడ్డదని, ద్వేషము కలిగి, పక్షపాతముతో ఉంటున్నారు?

వాంఛతో దేవుని సేవించుట వంటివి మనము చెయ్యకూడదని క్రీస్తు విరోధి మరియు అబద్ధ ప్రవక్తలు చెప్పుచున్నారు. దేవుని ఆజ్ఞలు పాటించుట, దేవుని వాక్యమును వాంఛతో ప్రకటించుట పాపమని వారు చెప్తున్నారు. కానీ ప్రకటన గ్రంథములో, రోషము గలిగియుండవలెనని లేకపోతే నోటినుండి ఉమ్మివేయుదునని యేసు ఆజ్ఞాపించెను (ప్రకటన గ్రంథము 3:16). రోషము మరియు ధైర్యము (వాంఛ) ఈ రెండూ దేవుని యొక్క మరియు ఆయనచే పట్టాభిషిక్తులైన వారి యొక్క కట్టుబాట్లు. మనము ఏమిచేసినా సంపూర్ణ హృదయముతోను (మత్తయి సువార్త 22:37) రోషముతోను (వాంఛతోను) ప్రభువు కొరకు చెయ్యవలెనని మనకు ఆజ్ఞాపించబడినది (కొలస్సయులకు 3:23). దేవుని వాక్యము వలన (దానిలో దేనితోనైనా) మనుషులు అభ్యంతరపడినట్లయితే అలాంటివారు పశుప్రాయులని దేవుడు చెప్తున్నారు. అంతేగాక దేవుని వాక్యమును నిందించి తిరస్కరించుట పాపమని దేవుడు చెప్పుచున్నారు.[40] దేవుని వాక్యమును తిరస్కరిస్తున్నారంటే వారు క్రీస్తును తిరస్కరించటమే. మనము క్రీస్తు అయివున్న దేవుని వాక్యమును అంగీకరించుట వలన (నమ్ముటవలన) మాత్రమే మనము రక్షింపబడుదుము. **"ప్రభువైన యేసుక్రీస్తు (వాక్యమైయున్న) నందు నమ్మికయుంచుము.. నీవు రక్షింపబడుదువు" (అపొస్తలుల కార్యములు 16:31).**

ఈ వాటికన్ తన మాఫియా ద్వారా లైంగికచిత్రాలు, వ్యభిచారము, మాదకద్రవ్యములు, మత్తుపానీయములను తయారుచేసి వాటిని పంపిణీ చేయుట ద్వారా దేశము యొక్క నైతిక విలువలను నాశనము చేసింది. ఇప్పుడు భక్తిగలిగినట్లు నటిస్తూ.. మన దేశము మీద, లోకమంతటి మీద తానే చల్లిన బురదను కనబడకుండా చేయుటకు నిషేధ చట్టములను తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తున్నది.

ఈ తెగ.. తాను మంచిదానని, మర్యాదకలదానని, నిర్మలమైనదానని, భక్తిగలిగినదానని నిన్ను నమ్మించుటకు మోసపూరితంగా ముసుగువేసుకుని ఇలా చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా నిషేధం (సెన్సార్ షిప్) తెచ్చుటకు ఈ తెగ యొక్క తొలి ప్రయత్నమిది.[41] ఈ నిషేధంతో (సెన్సార్ షిప్) ఆమె రెండవ ఉద్దేశం ఏమిటంటే.. పరిశుద్ధ గ్రంథము పూర్తిగా వ్యతిరేకమైన విధంగా తన ఉద్దేశానుసారముగా తాను చేస్తున్న ప్రసంగములు తప్ప.. పరిశుద్ధ గ్రంథముతో సహా ప్రతివిధమైన ప్రసంగములను నిషేధించటం.[42] తన యొక్క సాతాను చర్యలు లోకము ఎరుగదని ఆమెకు తెలుసు. ఈ బురద, అశ్లీలం అంతటినీ తొలుత తానే సృష్టించిందని తెలియని లోకము.. ఇప్పుడు తన ముందస్తు ప్రణాళిక ప్రకారము చేస్తున్న "ఘనమైన" ప్రయత్నాలను అభినందిస్తూ, తనను ఆరాధిస్తారని ఆమెకు తెలుసు. తన గురించి, తన యొక్క పన్నాగముల గురించి ఎరుగని ప్రతి ఒక్కరినీ ప్రభువుకు దూరపరచి, తన దగ్గరకు తెచ్చుకొనుటకు ఆమె అనుసరించే పద్ధతి ఇది.

ఈ గ్రుడ్డివారి కోసం ఆమె వద్ద ఉన్న భవిష్యత్తు ప్రణాళికలు నరకము. దురవస్థ అనేదానికి సహచరులు కావాలి, కాబట్టి సాతాను వాడి అనుచరులు ఒంటరిగా కాల్చబడడానికి ఇష్టపడరు. నరకము యొక్క బాధను వారితోకూడ నీవు ఎల్లకాలమూ పంచుకోవాలని వారు నిన్ను కోరుచున్నారు మిత్రమా.[43] నీకొరకు వారు కోరుచున్నది నీవు కోరుదువా? లేక సమస్తమైన దుష్టత్వమునకు, సమస్తమైన మోసమునకు, ఎలాంటి హానికరమైన వాటికిని దూరముగా, నీకొరకు యేసయ్య ఆయనతో సిద్ధపరచిన నిత్యమైన సంతోషమును నీవు కోరుదువా?[44]

## దేవునితో సరిపడుము

సంకుచితమై తాత్కాలికమైన ఈ లోకము కోసం జీవించవద్దు.[45] ఈ సాతాను మరియు అతని రోమన్ క్యాథలిక్ తెగచే వ్యర్థమైన సంకుచితమైన సాతాను మతసంబంధమైన లోకపరిపాలన అనే ఆలోచనను తిరస్కరించుము.[46] సృష్టికర్త, విశ్వపాలకుడు నీ కొరకు సిద్ధము చేసిన ప్రణాళికను తెలుసుకొనుట ద్వారా నీ నిత్య భవిష్యత్తు ప్రణాళికను రచించుకొనుము. నీవు అలా చెయ్యకపోతే.. ఈ దయ్యము లాగ తాను దేవుని ప్రతినిధి అని ఈ లోకానికి తానే "దేవుడ"నని తన్నుతాను పిలుచుకొనే సాతాను సంబంధీకుడవని, దేవునిని ధిక్కరించువాడవని, దేవునికి కనిపిస్తుంది. దేవునితో సరిపడుము — ఆలస్యం కాకముందే (సాతానుకు ఇప్పటికే జరిగినట్లు). నరకము నుండి వారి బాధ సంబంధమైన పొగ యుగయుగములు లేచును (ప్రకటన గ్రంథము 14:11).

**"రండి మన వివాదము తీర్చుకొందము, అని యెహోవా ఈ మాట సెలవిస్తున్నారు: మీ పాపములు రక్తమువలె ఎఱ్ఱనివైనను అవి హిమము వలె తెల్లబడును; కెంపువలె ఎఱ్ఱనివైనను అవి గొఱ్ఱెబొచ్చువలె తెల్లనివగును" యేసు రక్తము ద్వారా (యెషయా 1:18).**

దేవుడు మనపై తన ప్రేమచేత.. ఆయన ఎంతగానో ప్రేమించిన దానిని (ఆయన కుమారుని) మనకొరకు చనిపోవుటకు పంపెను. యేసు మనలను ఎంతగా ప్రేమించాడంటే.. మన పాపములు కడిగివేయబడి క్షమించబడునట్లు ఆయన తన ప్రాణమును బలియిచ్చి, తన రక్తమును చిందించెను.[47] దేవుడు, ఆయన కుమారుడైన క్రీస్తు మనలను ప్రేమించినట్లు మనము ప్రేమించినట్లయితే, అప్పుడు దేవుడు మరియు ఆయన కుమారుడు ఉచితంగా ఇచ్చిన ఈ జీవితము వారు పొందునట్లుగా, మన పాపములను మన ప్రాచీన దుష్టమైన జీవితమును విడిచిపెట్టి, దేవుని వాక్యమును సరిగ్గా నేర్చుకొని, ఎంతో కాలంగా అబద్ధములను నమ్మిన ఈ లోకమునకు ఆయన సత్యములను మనము ఇచ్చెదము అయితే బోధించువాడు లేకుండా వారు ఎలాగ తెలుసుకొందురు (ప్రభువు మార్గములన్నీ ఎరుగనివాడు కాక నేర్చుకొన్నవాడు)?[48]

**"సమ్మతింపక తిరుగబడినయెడల నిశ్చయముగా మీరు ఖడ్గము పాలగుదురు: యెహోవా ఇలాగుననే సెలవిచ్చియున్నారు" (యెషయా 1:20).**

**38** మత్తయి సువార్త 4:3–11, 16:21–23, ప్రకటన గ్రంథము 22:18–19 **39** ఎఫెసీయులకు 4:27, 6:17, 2 థెస్సలొనీకయులకు 2:14–15, 2 తిమోతికి 1:13, తీతుకు 3:10, హెబ్రీయులకు 4:12, యాకోబు 4:7 **40** యెహెజ్కేలు 20:21–24, జెకర్యా 7:11–13, యాకోబు 2:10–11, 1 యోహాను 3:4 **41** *Church and State* (చర్చి మరియు ప్రభుత్వం), 37వ భాగం, నెం. 1, జనవరి 1984, 16 పేజీ **42** *The Vatican Empire* (వాటికన్ సామ్రాజ్యం), నినో లోబెల్లో, 68 పేజీ **43** మత్తయి సువార్త 22:13, 25:30–46, మార్కు సువార్త 9:43–44, లూకా సువార్త 3:17, 2 థెస్సలొనీకయులకు 1:1–9, 2 పేతురు 2:4, 9, ప్రకటన గ్రంథము 14:10–11 **44** యెషయా 64:4, 1 కొరింథీయులకు 2:9, ప్రకటన గ్రంథము 7:16–17, 21:3–4, 22–27, 22:1–5 **45** కీర్తనలు 103:15–18, యోహాను సువార్త 12:25, యాకోబు 1:9–12, 1 యోహాను 2:15–17 **46** దానియేలు 7:7–11, 23–26, ప్రకటన గ్రంథము 14:8, 16:10–11, 17:15–18, అధ్యా. 18, 19:20 **47** మత్తయి సువార్త 26:28, అపొస్తలుల కార్యములు 13:38–39, హెబ్రీయులకు 9:22, 26, 1 యోహాను 1:7 **48** రోమీయులకు 10:14

మీరు రక్షింపబడగోరినయెడల ఈ ప్రార్థన చెప్పండి, అప్పుడు మీరు రక్షింపబడెదరు:

**నా ప్రభువా నా దేవా, పాపినైన నా ఆత్మ మీద నీ కనికరముంచుము.[49] యేసుక్రీస్తు సజీవుడైన దేవుని కుమారుడని నేను నమ్ముచున్నాను.[50] ఆయన సిలువయందు చనిపోయి నా పూర్వపాపముల క్షమాపణ కొరకు తన ప్రశస్తమైన రక్తమును కార్చెనని నేను నమ్ముచున్నాను.[51] పరిశుద్ధాత్మ శక్తి ద్వారా దేవుడు యేసును మృతులలోనుండి లేపెనని నేను నమ్ముచున్నాను,[52] మరియు ఆయన ఇప్పుడు దేవుని కుడి పార్శ్వమున కూర్చొని నా పాపపు ఒప్పుకోలును నా ప్రార్థనను ఆలకిస్తున్నారని నేను నమ్ముచున్నాను.[53] ప్రభువైన యేసూ నేను నా హృదయ ద్వారమును తెరచి మిమ్మును ఆహ్వానిస్తున్నాను.[54] నా స్థానమైన కల్వరి సిలువలో మీరు కార్చిన ప్రశస్తమైన రక్తములో నా మురికి పాపములన్నిటిని కడిగి వేయుము.[55] ప్రభువైన యేసూ మీరు నన్ను తృణీకరించరు; మీరు నా పాపములను క్షమించి నా ఆత్మను రక్షిస్తారు. ఏలయనగా మీ వాక్యమైన పరిశుద్ధ గ్రంథము ఇలాగ సెలవిస్తున్నదని నాకు తెలుసు.[56] మీరు నాతో సహా ఎవరినీ త్రోసివేయరని మీ వాక్యము చెప్పుచున్నది.[57] కాబట్టి మీరు నా ప్రార్థన వినియున్నారని నాకు తెలుసు, మీరు నాకు జవాబు ఇచ్చారని నేను యెరుగుదును, నేను రక్షింపబడినానని యెరుగుదును.[58] ప్రభువైన యేసూ, నా ఆత్మను రక్షించినందుకు మీకు వందనములు. కనుక నేను ఇకను పాపము చేయక మీరు ఆజ్ఞాపించినట్లు నడుచుకుని మీకు నా కృతజ్ఞతలు చెల్లించుకొందును.[59]**

రక్షణ తరువాత, తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో నీటియందు పూర్తిగా మునుగుట ద్వారా బాప్తిస్మము పొందుమని యేసు చెప్పెను.[60] ఇంగ్లీష్లో కింగ్ జేమ్స్ వెర్షన్ (K.J.V.) పరిశుద్ధ గ్రంథము మరియు తెలుగులో బైబిల్ సొసైటి ఆఫ్ ఇండియా ద్వారా ప్రచురించబడిన పరిశుద్ధ గ్రంథము శ్రద్ధగా చదివి, అది ఏంచెప్పుందో అలాగు చేయుము.[61]

నీ రక్షణ గురించి ఇతరులకు చెప్పవలెనని ప్రభువు కోరుచున్నారు. నీవుకూడ టోనీ అలామో పాస్టరుగారి సువార్త లిటరేచరుకు పంపిణీదారుడు కాగలవు. ఉచితముగా ఆ లిటరేచరు మీకు పంపించబడును. మరింత సమాచారము కొరకు ఫోన్ చెయ్యండి లేదా ఇమెయిల్ పంపండి. ఈ లిటరేచరు మరెవరితోనైనా పంచుకొనండి.

యేసయ్య ఆజ్ఞాపించినట్లు లోకమంతా రక్షింపబడవలెనంటే, దేవుని దశమభాగములను, కానుకలను నీవు దోచుకొనవద్దు. "దేవుని నుండి మనుష్యుడు దొంగిలునా? అయినా మీరు నాయొద్ద దొంగిలితిరి. దేనివిషయములో మేము నీయొద్ద దొంగిలితిమని మీరందురు? పదియవ భాగమును, ప్రతిష్టార్పణలను ఇయ్యక దొంగిలితిరి. మీరు శాపగ్రస్తులైయున్నారు: ఈ జనులందరు నాయొద్ద దొంగిలించుచున్నారు (సమస్త లోకము). నా మందిరములో (ఆత్మలు రక్షింపబడునట్లు) ఆహారముండునట్లు (ఆత్మసంబంధమైన ఆహారము) పదియవ భాగమంతయు (ఆ 'దశమ భాగము' అనగా మీ మొత్తము ఆదాయములో పదవ వంతు) మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీనిని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపువాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు. మీ పంటను తినివేయు పురుగులను (సాతాను) నేను గద్దించెదను, అవి మీ భూమిపంటను నాశనము చేయవు, మీ ద్రాక్షచెట్లు అకాలఫలమును రాల్పకయుండునని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు; అప్పుడు ఆనందకరమైన దేశములో మీరు నివసింతురు గనుక అన్యజనులందరు మిమ్మును ధన్యులందురని సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు" (మలాకీ 3:8-12).

## పోపు యొక్క మరిన్ని రహస్యములు ఇవిగో

వాటికన్ ఎంత రహస్యమైనదనగా.. అందులో వారి మతసంఘములో క్రింది స్థాయిలో పనిచేయు బోధకులకు, సన్యాసినులకు, ఫెడరల్ ప్రభుత్వపు సంస్థలలో క్రింది స్థాయిలో పనిచేసేవారికి.. తామంతా ప్రపంచంలో అతిపెద్ద చెడు మత వ్యవస్థలో భాగస్వాములమని తెలియదు. మత్తుపదార్థములు, వ్యభిచారము, అశ్లీల చిత్రములు, త్రాగుడు, బ్లాక్ మార్కెట్ – ప్రతివిధమైన నీచకార్యము – వాటికన్ నుండి మరియు దాని యొక్క ప్రభుత్వ సంస్థల నుండే వస్తున్నాయనీ వారికి తెలియదు.[62] వాటికన్ మతపెద్దలలో దాదాపు 68 శాతం స్వలింగ సంపర్కం (పురుషులు పురుషులతోను, స్త్రీలు స్త్రీలతోను లైంగిక సంబంధములు కలిగియుండుట), పాపభరిత లైంగిక సంబంధాలు అనే నేరాలకు పాల్పడువారని ఈ పెద్ద రోమన్ క్యాథలిక్ మతశాఖ నుంచి బయటపడిన వారు ప్రకటించారు. ఇలాంటి చర్యలన్నీ దేవుడు పూర్తిగా నిషేధించెను. వారు పశ్చాత్తాపపడకపోతే అలాంటి వారి ఆత్మలు నరకమునకు వెళ్లును.[63] అనేక యుగముల నుండి అనేకమంది ప్రసిద్ధులు వాటికన్ ఒక "అవినీతి కూపం" అని చెప్పారు.

ప్రస్తుత పోపు అయిన రెండవ జాన్ పాల్ పోలండ్‌లోనున్న క్రాకోవ్‌లో బోధకుడిగా పనిచేసినప్పుడు జరిగిన ఘటనల గురించి.. ఇంతకుముందు చాలా సంవత్సరాలు వాటికన్‌లో ఉన్నతపదవిలో పనిచేసి, కేవలం పోపుకు మాత్రమే జవాబుదారీగా ఉండే జెస్యూట్ బోధకుడు ఒకరు నాతో చెప్పెను. భవిష్యత్తులో కాబోయే పోపు అయిన ఈ రెండవ జాన్ పాల్ యెడల అక్కడి ఫ్యాక్టరీ శ్రామికులు చాలా కోపముగనుండిరని.. అతడిని చంపాలని చాలా మంది శ్రామికులు తలంచారని, అతడు తమ సమీపములోనికి రావటానికి వారు ఎంతమాత్రమూ ఒప్పుకొనలేదని వెల్లడించెను. తమ చిన్న పిల్లలను అతడు వేధిస్తున్నాడని వారికి తెలిసిందని, ఆ తరువాత అతడు తమ సమీపంలోకి వస్తే వారు అతడిపై చమురుతో తడిసిన మురికిగుడ్డలను విసిరేవారని కూడా వివరించాడు. ఇంతేకాక అతడు (ప్రస్తుత పోప్ రెండవ జాన్ పాల్) స్వలింగ సంపర్కుడని కూడా వారు చెప్పారు. ఇదంతా.. వాటికన్ ద్వారా నియంత్రించ బడుతున్న మన ఫెడరల్ ప్రభుత్వము స్వలింగ సంపర్కుల పట్ల వివక్షకు వ్యతిరేకంగా చేసిన కొత్త చట్టాలు ఎందుకో వివరిస్తుంది.

రెండవ జాన్ పాల్ బోధకుడుగా ఉన్నప్పుడు ప్రేమ (కామము) గురించి తాను వ్రాసిన పుస్తకములో సిగ్మండ్ ఫ్రాయిడ్ గురించి అతడేదో పరిశుద్ధమైన విషయములు వ్రాసినట్లు తరచుగా ఉదహరించేవాడు. సిగ్మండ్ ఫ్రాయిడ్ ఒక యూదుడు. అతడు రోమన్ క్యాథలిక్‌గా మతం మార్చుకొన్నవాడు. ఇతడు లోకంలో ప్రసిద్ధిగాంచిన విపరీతబుద్ధి గలవాడని పేరు. సాతాను వాటికన్ ఒకే ప్రపంచపు ప్రభుత్వము, చర్చి, మీడియా ద్వారా ఇతనిని, ఇతనితో పాటు మనోరోగ సంబంధమైన భాగమును హెచ్చించి.. "పాపము" మరియు "అపరాధ భావం" అను మాటలను మరుగుచేయ ఉద్దేశించెను. తద్వారా.. ఈనాడు, గతంలోనూ మానవునితో దేవుని లోకాతీత సంబంధముల యందు విశ్వాసమును ప్రకటించిన వారిని.. మానసిక చికిత్సాకేంద్రములకు పంపించుటకు మానసికవేత్తలను, మనోరోగనివారణ నిపుణులను వాటికన్ వాడుకోగలదు. ఇది ఒక "వేశ్య" అని దేవుడు ప్రకటనలో చెప్పిన ఈ తెగను, మతవిధానమును దేవుని వాక్కు చేత బట్టబయలు చేసే ప్రతి ఒక్కరినీ; చనిపోయినవారిని జీవింపజేయాలని, వ్యాధిగ్రస్తులను స్వస్థపరచాలని, దెయ్యములను పారద్రోలాలని, తిరిగి జన్మించాలని, సాతానును (ప్రకటనలో చెప్పిన వ్యభిచారిణి) ఎదిరించి దాని బండారం బట్టబయలు చేయాలని క్రీస్తు ఇచ్చిన ఆదేశములతో సహా దేవుని యొక్క ప్రతి వాక్యమును ఆచరించు వారినీ ఈ మానసికవేత్తలు, మనోరోగ నివారణ నిపుణులు మరియు వాటికన్ యొక్క బలమైన వార్తా మీడియా నిరంతరము హేళనచేస్తూ ఉంటారు. రెండవ జాన్ పాల్ తన పుస్తకములో అంగీకరించినట్లు అతడి యొక్క మరియు ఫ్రాయిడ్ యొక్క విపరీత ఆలోచనలు సమాంతరముగానుంటాయి.

ఇప్పుడు అతడు గొప్ప అధికారమును (రోమన్ క్యాథలిక్ తెగ యొక్క మరియు ఫెడరల్ ప్రభుత్వ సంస్థల పాలకుడు) చేజిక్కించుకున్నాడు కాబట్టి.. అతనికి తోచినట్లు చట్టములను చెయ్యగలడు. ఇప్పుడు.. కాలేజీ వసతి గృహాలలో యవ్వనస్తులైన స్త్రీ, పురుషులు ఒకే మరుగుదొడ్లు వాడుటను తప్పనిసరి చేస్తూ చట్టములు చేయుట ద్వారా అతని విపరీత ఊహానుభూతి అనుసారంగా మనం జీవించాలని కోరుకొనుచున్నాడు. మానవ జాతి తన చట్టముల వలన తన యొక్క వక్ర పద్ధతిలో తప్పనిసరిగా జీవిస్తుండటాన్ని చూసి వాడి విపరీత మెదడు సంతోషించుచున్నది. వక్రమైన, మరణకరమైన ఈ రోమ్ చట్టములను తన యొక్క ఫెడరల్ ప్రభుత్వములోని డిపార్టుమెంట్ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, డిపార్టమెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అనే రెండు సంస్థల ద్వారా అమలు చేయబడుచున్నవి.[64] ఈ పేర్లు వినడానికి చాలా అధికారపూరితంగా ఉన్నప్పటికీ.. 'స్నో వైట్' ముసుగులో వాటికన్ దాగుకుంటున్న రీతిగానే ఇవి కూడా ముసుగులోనే ఉన్నాయి.

దేవునికి సాతానుకు మధ్య ఆధ్యాత్మిక యుద్ధము నందు మనము సంతోషించి బహుగా ఆనందించుదుము. ఎందుకంటే.. "పరలోకమందు మీ బహుమానము అధికమగును: మీకు ముందున్న ప్రవక్తలు అలాగునే హింసించబడిరి" (మత్తయి సువార్త 5:12) అని యేసయ్య చెప్పెను. మనది లోకములో అత్యంత బలమైన పరిశుద్ధ గ్రంథము నమ్మే క్రైస్తవ సంస్థ (ఈ వాస్తవమునకు మనము గర్వించుదుము).

"ఎవనిని బాధపెట్టకయు, ఎవనిమీద అపనింద వేయవద్దు" (లూకా సువార్త 3:14) అని యేసయ్య చెప్పిన మాటను లెక్కచెయ్యక కొంతమంది అబద్ధ ప్రచురణకర్తలు (చివరకు

**49** కీర్తనలు 51:5, రోమీయులకు 3:10-12, 23 **50** మత్తయి సువార్త 26:63-64, 27:54, లూకా సువార్త 1:30-33, యోహాను సువార్త 9:35-37, రోమీయులకు 1:3-4 **51** అపొస్తలుల కార్యములు 4:12, 20:28, రోమీయులకు 3:25, 1 యోహాను 1:7, ప్రకటన గ్రంథము 5:9 **52** కీర్తనలు 16:9-10, మత్తయి సువార్త 28:5-7, మార్కు సువార్త 16:9, 12, 14, యోహాను సువార్త 2:19, 21, 10:17-18, 11:25, అపొస్తలుల కార్యములు 2:24, 3:15, రోమీయులకు 8:11, 1 కొరింథీయులకు 15:3-7 **53** లూకా సువార్త 22:69, అపొస్తలుల కార్యములు 2:25-36, హెబ్రీయులకు 10:12-13 **54** 1 కొరింథీయులకు 3:16, ప్రకటన గ్రంథము 3:20 **55** ఎఫెసీయులకు 2:13-22, హెబ్రీయులకు 9:22, 13:12, 20-21; 1 యోహాను 1:7, ప్రకటన గ్రంథము 1:5, 7:14 **56** మత్తయి సువార్త 26:28, అపొస్తలుల కార్యములు 2:21, 4:12, ఎఫెసీయులకు 1:7, కొలస్సయులకు 1:14 **57** మత్తయి సువార్త 21:22, యోహాను సువార్త 6:35, 37-40, రోమీయులకు 10:13 **58** హెబ్రీయులకు 11:6 **59** యోహాను సువార్త 5:14, 8:11, రోమీయులకు 6:4, 1 కొరింథీయులకు15:10, ప్రకటన గ్రంథము 7:14, 22:14 **60** మత్తయి సువార్త 28:18-20, యోహాను సువార్త 3:5, అపొస్తలుల కార్యములు 2:38, 19:3-5 **61** ద్వితియోపదేశకాండము 4:29, 13:4, 26:16, యెహోషువ 1:8, 22:5, 2 తిమోతికి 2:15, 3:14-17, యాకోబు 1:22-25, ప్రకటన గ్రంథము 3:18 **62** ప్రకటన గ్రంథము 17:1-6, 18:2-3, 23-24 **63** మత్తయి సువార్త 15:18-20, రోమీయులకు 1:20-32, 1 కొరింథీయులకు 6:9-10, 18, 10:8, ఎఫెసీయులకు 5:5, హెబ్రీయులకు 12:16-17, 13:4, ప్రకటన గ్రంథము 21:8 **64** *Vatican USA* (వాటికన్ యుయస్ఎ), నినో లోబెల్లో. 78-79 పేజీ

కొంతమంది వారి అబద్ధ ప్రచురణలను నిజాలుగా చూపించటానికి పరిశుద్ధ గ్రంథము కూడా ప్రచురించారు) ఈ చెడు మత వ్యవస్థల గురించి వారి పుస్తకములలో మమ్మును కూడా చేర్చారు. వారి ఘోరమైన అసత్యములనుబట్టి, ప్రభువుయొక్క యదార్థమైన పరిచర్యను ఎత్తిపట్టవలసిన అవసరతనుబట్టి, వీరియొక్క కుటిలమైన ప్రచురణలను మేము పరీక్షించవలసివచ్చెను. అయితే వాటిని వాటికన్ మతశాఖతో ప్రమేయముగలిగిన జెస్యూట్ వారు చేసిరని మేము కనుగొంటిమి.

**“నా ప్రజలను నలుగుగొట్టి మీరేమిచేయుదురు, బీదల ముఖములను నూరి మీరేమి చేయుదురు? అని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నారు” (యెషయా 3:15).**

**“మానవుడు ఏమి విత్తునో దానినే కోయునని” మీరెరుగరా? (గలతీయులకు 6:7). మనుష్యులకు మీరు చేసినదానికి దేవుడు అనేక రెట్లు మీకు చేయును... “పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమునిత్తును, అని ప్రభువు చెప్పుచున్నారు,” “నేనే ప్రతిఫలమునిత్తును” (రోమీయులకు 12:19, హెబ్రీయులకు 10:30).**

మనుష్యులు మనమీద అబద్ధము చెడ్డమాటలెల్ల చెప్పినప్పుడు మనము సంతోషించవలెను ఏలయనగా మన బహుమానము గొప్పది (యేసు చెప్పెను) (మత్తయి సువార్త 5:11–12).

వాటికన్ యొక్క యు.ఎస్. ఫెడరల్ ప్రభుత్వ సంస్థలు మరియు దాని యొక్క వార్తా మీడియా (కట్టగలసి) కూడా.. గత పదిహేను సంవత్సరముల నుండి మన మీద అబద్ధపు నిందలు వేసి, మనలను కోర్టుకు లాగి, నిరంతరము మనకు వ్యతిరేకముగ దుష్ప్రచారములు[65] చేసినందున మనము ఎంతో సంతోషించునట్లు, పరలోకములో మన బహుమానము అధికమగునట్లు చేసిరి. పరిశోధనలలో తేలినదేమంటే.. ఈ వార్తా మీడియా[66] మరియు పైన చెప్పబడిన ప్రభుత్వ సంస్థలు వాటికన్ రహస్య నియంత్రణలో లేదా దాని యాజమాన్యములో ఉన్నాయని మేము కనుగొన్నాము. ఈ నిజాలను మాకు తెలియజేసినందుకు, మా ఖచ్చితమైన ప్రతిఫలములను నిశ్చయముగ ఖరారు చేసినందుకు మీకు వందనములు కృతజ్ఞతలు చెల్లించుచున్నాము యేసయ్యా. కీర్తనకారుడైన దావీదు ఇలా వ్రాస్తున్నాడు:

**“మనము వారి కట్లు తెంపుదము రండి, వారి పాశములను మనయొద్దనుండి పారవేయుదము రండి అని చెప్పుకొనుచు, (వారిని వదిలించుకుందాం) భూరాజులు యెహోవాకును ఆయన అభిషిక్తునికి (మరియు ఆయన ప్రజలకు) విరోధముగా నిలువబడుచున్నారు, ఏలికలు ఏకీభవించి ఆలోచన చేయుచున్నారు. ఆకాశమందు ఆసీనుడగువాడు నవ్వుచున్నాడు, ప్రభువు వారినిచూచి అపహసించుచున్నాడు, ఆయన ఉగ్రుడై వారితో పలుకును, ప్రచండకోపముచేత వారిని తల్లడింపజేయును” (కీర్తనలు 2:2–5).**

## దేవునికి వ్యతిరేకముగ పోరాడువారికి భయంకరమైన ప్రతిఫలములు

తండ్రియైన దేవుడు, ఆయన కుమారుడైన క్రీస్తుయేసు, పరిశుద్ధాత్మ మరియు దేవునిచే అభిషిక్తులైనవారికి వ్యతిరేకముగా పోరాడుచున్న ఈ దురదృష్టవంతులను మీ ప్రార్థనలలో చేర్చండి, ఎందుకనగా వీరు తమ పోరాటాన్ని కొనసాగించినట్లయితే, వారికి భయంకరమైన ప్రతిఫలము ఖచ్చితముగానుండును. పరలోకములోనున్న మన తండ్రి, ఆయన కుమారుడైన యేసుక్రీస్తువలె మనము కూడా వీరెవ్వరూ నరకానికి వెళ్లవలెనని కోరుకోనము. కాబట్టి.. వీరు ప్రభువైన యేసుక్రీస్తును కనుగొని ఆయనను తమ స్వంత రక్షకునిగ పొందుకొని.. నిత్యనరకములో నశించిపోవునట్లు చేయు నిష్ప్రయోజనమైన అవినీతి కార్యములను వీరు చేయక, దేవుని కొరకు శ్రమిస్తూ మంచి పనులు చేయుట ప్రారంభించునట్లు యేసుక్రీస్తు నామమున ప్రార్థనచెయ్యవలెనని మేము ప్రజలందరికి ఉపదేశించుచున్నాము. (సాతాను కోసం మేము ప్రార్థన చెయ్యడం గాని లేక పరిశుద్ధాత్ముని దేవదూషణ చేసినవారి గురించి గాని ప్రార్థనచెయ్యవలెనని మేము చెప్పుటలేదు – 1 యోహాను 5:16).

యేసయ్య చెప్పినట్లుగా.. మేము హింసలు పొందునంతగా మా సంఘము విస్తరించి పెరిగి బలమైనదిగ నున్నది. దేవుడు లోకమును అంతగా ప్రేమించినప్పుడు మనము ప్రేమించవలెను గదా? ప్రశస్తమైన ఆత్మలు వాటికన్ మరియు దాని అనుబంధమైన వాటినిబట్టి మృగము యొక్క ముద్రను వేసుకొని నరకమునకు వెళ్లకూడదని, ఇంక ఎంతమాత్రము మోసపోకూడదని దీనిని మేము ప్రేమతో చెప్పుచున్నాము.[67]

ఈ మతశాఖ యొక్క (రోమన్ క్యాథలిక్ మతశాఖ) మరియు దాని అనుబంధమైన వాటి యొక్క వాస్తవములను బహిర్గతపరచిన ప్రతి ఒక్కరిని – చరిత్ర మొదలుకొని ఇప్పటివరకు – భిన్నమతావలంబికులని, దుష్టులని, ప్రమాదకరమైనవారని, రహస్యులని, పరమత ద్వేషులని మొదలగు రీతిగా నిందించారు. వారందరూ వాటికన్ యొక్క ప్రతిష్టను హత్యచేయు భారీ ప్రచారానికి బలయ్యారు.

మాకు వాటికన్ అంటే అనవసరమైన భయమనే మానసిక రోగం పట్టుకున్నదని కూడా వారు అంటారు. అబ్రహాం లింకన్ మరియు జాన్ యఫ్. కెనడీలకు వాటికన్ అంటే అనవసరమైన భయమనే మానసిక రోగం పట్టుకుందా? ఈ రోజున వాటికన్ మరియు దాని నియంత్రణలో ఉన్న యు.ఎస్ ఫెడరల్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ద్వారా హింసకు, వేధింపులకు గురవుతున్న.. ఉద్యోగాలు లేక, ఆకలితో అలమటిస్తున్న (ఆకలిబాధ చేత దొంగతనం చేసినందువల్ల కొందరు జైళ్లలో మగ్గుతున్నారు) లక్షలాది మంది ప్రజలకు కూడా వాటికన్ అంటే అనవసరమైన భయమనే మానసిక రోగం పట్టుకుందా?

ఇలా బండారం బయటపెట్టినందువల్ల రోమన్ క్యాథలిక్ మతశాఖ తామే హింసింపబడుతున్నట్లు నటిస్తూ ఏమీ ఎరుగుని అమాయకులవలె “మాకు ఎందుకు ఇలాగ జరుగుచున్నది?” అని అంటుంటారు. తాము చేయు పనుల గురించి తెలియని వారు తమ పట్ల సానుభూతి చూపించుదురని (నాకు సాతాను పట్ల సానుభూతి లేదు) అలాగ నటించుదురు. దేవుని వాక్యమైన పరిశుద్ధ గ్రంథమును, నేను వ్రాయలేదు, దానిని నేను కేవలము బోధిస్తాను. దేవుడు చెడును మాత్రమే ద్వేషించును, మంచిని కాదు.[68]

అమయాకత్వము, భక్తిపరాయణత్వమును నటిస్తున్నందుకు, తన బాహ్యారూపమును స్నో వైట్ వలె చూపే మేకప్ మరియు వస్త్రధారణ కళకు గాను వాటికన్ మరియు దానియొక్క జనానికి ఆస్కార్ అవార్డు ఇవ్వవలసివున్నది. దాని స్నో వైట్ దుస్తుల క్రింద చీముకారుతున్న కుళ్లిన పుండ్లు, గజ్జి, తామరలు ఉన్నాయి. బయటకు మాత్రము మంచి చిరునవ్వుతో.. “సహోదరుడా నేను నిన్ను ప్రేమిస్తున్నాను” అని చెప్తుంది. తన ఎముకల శరీరం వెనుక మృతవీరుల రక్తములో తడిసిన చేతులను దాచిపెట్టుకొని ఉంటుంది.[69]

వాటికన్ ఎప్పుడూ తన్నుతాను ఎలాగ ముసుగులో దాచుకొంటుందో ఒక ఉదాహరణ ఇది. రెండవ ప్రపంచ యుద్ధములో (అది మరొక వాటికన్ విచారణ) తాము ఓడిపోతున్నామని తెలిసినపుడు.. వెంటనే ఒక వెయ్యి మంది యూదులను దాచిపెట్టింది. తద్వారా.. అరవై లక్షల మంది యూదులను చంపిన తరువాత.. “మేము యూదులను దాచిపెట్టి, వారిని రక్షించాము. మేము యూదులను ప్రేమిస్తున్నాము” అని చెప్పుకునేందుకు ఇలా చేసింది. ఇది వాటికన్ వాస్తవంగా ఏం చేసిందనే నిజం.

ఇక అకాడమీ అవార్డులను గురించి మాట్లాడవలసివస్తే.. వాటికన్ చాలా కాలంనుండి సినిమా పరిశ్రమలో ఉంది.[70] బలమైన రోమన్ క్యాథలిక్ మత విధానం చేత బలంగా ప్రభావితమైన హాలీవుడ్ “సాంగ్ ఆఫ్ బెర్నాడెట్,” “గోయింగ్ మై వే,” లాంటి సినిమాలను, ఈ రోమన్ క్యాథలిక్ తెగను కీర్తిస్తూ చాలా సినిమాలను మనకు అందించింది. మరొకవైపు ప్రొటెస్టెంట్ సువార్తికులను క్రూరంగా చూపిస్తూ “ఎల్మర్ గాంట్రీ” వంటి సినిమాలనూ తీసుకువచ్చింది. టెలివిజన్లో చూపించిన “డ్రాగ్‌నెట్” ధారావాహిక మీకు గుర్తుందా? క్రైస్తవుడు అమ్మమ్మను గొంతుపిసికి చంపేసి తరువాత పెద్ద పరిశుద్ధ గ్రంథముతో నవ్వుతున్నట్లుగ ఎప్పుడూ చూపిస్తారు.[71] క్యాథలిక్ మత గురువుల పాత్రలు పోషించే బింగ్ క్రాస్‌బీ బ్యారీ ఫిట్జ్‌గెరాల్డ్ వంటి నటులు ఎల్లప్పుడూ మంచి గౌరవం, ఎంతో ఎక్కువ జీతాలు పొందారు. మీరు చూడండి.. వాటికన్ మనలను ఎన్నో రీతులుగా మానసికంగా దెబ్బకొడుతున్నది. (ఒకే ప్రపంచపు సంఘము యొక్క, మరియు సకల లోక ప్రభుత్వములకు నాయకి.)

స్నో వైట్ వలె తన పాత్రను కొనసాగిస్తూ.. వాటికన్ తన మట్టి దేవుడు, తన శాఖ నాయకుడికి తెల్లని సున్నం వేయటానికి తన మీడియాను ఉపయోగించుకుని సిబియస్ టీ.వీ లో మూడు గంటల పాటు ఉన్న ఒక ప్రత్యేకమైన కార్యక్రమం ద్వారా ముందుకు తెస్తోంది. అయితే.. ‘చమురులో తడిచిన మురికి బట్టలను విసిరేసిన’ ఉదంతాన్ని ఈ స్క్రిప్టులో చేర్చలేదని నేను ఖచ్చితముగ చెప్పగలను.

రోమన్ క్యాథలిక్ తెగలో అనేకమంది అందమైనవారున్నారు. వారు ఐశ్వర్యవంతులు కాదు. కొందరు చాలా బీదవారు కూడా. కొందరు ఉన్నత పదవులు ఆశించని వారు ఉన్నారు. చాలామంది చాలా వినయంగల వారు. సామాన్యులైన వీరికి.. ఇది చర్చి అని వీరితో చెప్పుకొన్న రోమన్ క్యాథలిక్ తెగ వారు చేసిన, చేయుచున్న దుష్ట కార్యముల గురించి తెలియదు. వారి నిజాయితీగల హృదయములను దేవుడు యెరుగును (ఆయన

---

**65** *Vatican Imperialism in the Twentieth Century* (20వ శతాబ్దంలో వాటికన్ సామ్రాజ్యవాదము), 155 పేజీ **66** *The Documents of Vatican II* (వాటికన్ యొక్క దస్తావేజులు – 2), వాల్టర్ అబాట్, యస్.జె. 319–331 పేజీ; *Vatican Imperialism in the Twentieth Century* (20వ శతాబ్దంలో వాటికన్ సామ్రాజ్యవాదము), 150 పేజీ; *The Rockefeller File* (ది రాక్ ఫెల్లర్ ఫైల్), గారీ అలెన్, అధ్యా. 6; *None Dare Call It Conspiracy* (అది కుట్ర అని పిలవటానికి ఎవరూ ధైర్యం చేయకూడదు), గారీ అలెన్, అధ్యా. 5; *Collier's National Encyclopedia* (కాల్లియర్స్ నేషనల్ ఎనసైక్లోపీడియా), 1936, సంప్రదింపు “Illuminati” (ఇల్యూమినటి); *Catholic Encyclopedia* (క్యాథలిక్ ఎన్‌సైక్లోపీడియా), సంప్రదింపు “Illuminati” (ఇల్యూమినటి), “Ingolstadt” (ఇంగోల్‌స్టాడ్) **67** ప్రకటన గ్రంథము 13:16–18, 14:9–11, 19:20 **68** కీర్తనలు 7:11, 45:6–7, సామెతలు 8:13, ఆమోసు 5:15, రోమీయులకు 1:18, హెబ్రీయులకు 1:8–9 **69** ప్రకటన గ్రంథము 17:1–6, అధ్యా. 18 **70** *Vatican USA* (వాటికన్ యుయస్ఏ), 20–21 పేజి **71** *Smokescreens* (పొగ తెరలు), 46 పేజి

మన హృదయము యొక్క దేవుడు). ఈ అజ్ఞానులైన మనుష్యులకు **"నా ప్రజలారా, దాని వద్ద నుండి బయటకు రండి"** (ప్రకటన గ్రంథము 18:4) అని దేవుడు చెప్పుచున్నాడు. కాబట్టి వారు త్వరగా వచ్చునట్లు మనము ప్రార్థనచేద్దాము.

రోమ్ వ్యభిచార గృహమును నడుపుతున్న (దుష్ట వాటికన్) సాతాను సంబంధ అధినాయకుడు (పోప్) మరియు దానికి అధికారమిచ్చు ప్రభుత్వములకు ఒక భయంకరమైన విషయాన్ని గుర్తుచేస్తున్నాం.. నీ అధికారం అనునది చాలా స్వల్ప కాలమే అని ప్రభువు సెలవిచ్చుచున్నాడు.

> **"అది ఒక్క ఘడియలో పాడైపోయెనే"** (ప్రకటన గ్రంథము 18:17).
>
> **"ఆ పట్టణపు పొగ యుగయుగములు పైకిలేచుచున్నది"** (ప్రకటన గ్రంథము 19:3).
>
> **"మరియు ఆ ఘటసర్పము నోటనుండియు క్రూరమృగము నోటనుండియు అబద్ధ ప్రవక్త నోటనుండియు కప్పలవంటి మూడు అపవిత్రాత్మలు బయలువెడలగా చూచితిని"** (ప్రకటన గ్రంథము 16:13).

యూదుల యాజకత్వము కల్వరియొద్ద ముగిసినది;[72] యాజకత్వము యొక్క అధికారము యూదులకు తప్ప ఇటలీవారికి గాని, పోలండు వారికి గాని, లేక మరి ఏ ఇతర జాతి ప్రజలకు ఇచ్చినట్లు బైబిల్లో ఎక్కడాలేదు. పన్నెండు యూదా గోత్రములలో, లేవీ గోత్రము నుండి మాత్రమే యాజకులను దేవుడు తీసుకొనివచ్చెను.[73] దీనినిబట్టి.. వాటికన్, లేఖనములకు వ్యతిరేకముగ ఒక ఊహా లోకములో నివసించుచు నమ్మించుచున్నది. "ఇది సమాప్తమాయెను," అని యేసు చెప్పినప్పుడు, యేసు మాత్రమే ప్రధాన యాజకుడు ఆయెను (యోహాను సువార్త 19:30).[74]

రోము నుండి యెరూషలేముకు మారాలని వాటికన్ కోరుకుంటోంది. 1973 సెప్టెంబరు 26న "హూస్టన్ క్రానికల్" అనే పత్రిక చెప్పినదేమంటే.. రాజకీయ అధికార వాంఛ గల హెన్రీ కిసింజర్ "యెరూషలేము ఒక అంతర్జాతీయ పట్టణముగ అగుటకు ఆ పవిత్ర స్థలములను, మతసంబంధమైన పరిపాలనను పోపునకు ఇచ్చి ఈ అధి మతశాఖకు (వాటికన్) సహాయపడెను."

పర్గెటరీ (purgatory) – తాత్కాలిక శిక్ష విధించే స్థలం – లేదా అటువంటి స్థలము గురించి పరిశుద్ధ గ్రంథము ఎన్నడూ ప్రస్తావించ లేదు. కానీ, **"మనుష్యులు ఒక్కసారి మృతిపొందుటకు నిర్ణయించబడినది, కానీ ఇది తీర్పు తరువాత జరుగుతుంది" అని పరిశుద్ధ గ్రంథము తేటగా చెప్తుంది (హెబ్రీయులకు 9:27)**. పరలోకము లేదా నరకము అంతకుమించి ఏదీలేదని దేవుడు చెప్పెను.[75] పరలోకము వెళ్లుటకు మార్గమును నీవు కొనలేవు మరి నరకం తప్పించుకొను మార్గము కూడా నీవు కొనలేవు.

మనం నమ్ముతున్నట్లు ఇతరులు నమ్మకపోతే చంపెయ్యమని క్రొత్త నిబంధనలో ఎక్కడా లేదు. అయితే అలాంటి హత్యలను "పవిత్ర పోరాటము" అని వాటికన్ చెప్తుంది. వాటిని సమర్థిస్తుంది. తద్వారా అది పూర్తిగా చెడు మత విధానమని, లేఖనములకు వ్యతిరేకముగనున్నదని మరోసారి నిరూపించుకొనుచున్నది.

యాభై సంవత్సరాల క్రితం ఆర్చి బిషప్ గిల్రాయ్ ఇలా చెప్పెను:

> **"పోస్టాఫీసును మన క్యాథలిక్ వారు నియంత్రించుట చేత.. పోస్టలు డిపార్టుమెంటు కొంత మంది రోమన్ క్యాథలిక్‌కు చెందని వారిని (భిన్నమతావలంబికులు), వారి జాడలు, కొన్నికొన్ని పరిస్థితులలో వారి కార్యకలాపాలు కనుక్కోవడానికి మార్గం ఉన్నది. అటువంటి వారిని మనం పోస్టాఫీసులపై నియంత్రణకు ఉంచినపుడు, వారు మీ సేవలోనున్నపుడు.. మన రహస్య పోలీసులను నేరపూరితంగా పట్టుకొనుట గురించి మనం భయపడనవసరం లేదు."**

ఈ వాస్తవాలు తెలిసినప్పుడు, పోస్టల్ డిపార్టుమెంటు వారు ప్రస్తుతము మన బల్క్ మెయిల్ రాయితీని తొలగించుటకు ఎందుకు ప్రయత్నిస్తున్నారో మనకు అర్థమవుతుంది. మనకున్న చిట్టచివరి రెండు రాజ్యాంగ హక్కులైన వాక్‌స్వాతంత్ర్యమును, మతస్వాతంత్ర్యమును అన్యాయముగా అణచివేసి పూర్తిగా వాటిని మనకు లేకుండా చేయుటకు వాటికన్ ప్రయత్నిస్తున్నది. రోమ్ యొక్క ఉపదేశానుసారముగా రాష్ట్ర మరియు ఫెడరల్ సంస్థలు, ప్రతి దేశములోని వాటి వార్తా సంస్థలు, న్యాయ వ్యవస్థలతో పాటు.. "పోప్ యొక్క రహస్యములు" అనేది "విద్వేష" సాహిత్యమని ఖచ్చితంగా చెప్పుదురు. మరియు నేను మీకు శత్రువును అనికూడ వారు మీకు చెప్పుదురు. కానీ.. అపోస్తలుడైన పౌలు చెప్పినట్లు.. "నేను మీకు సత్యము చెప్పినందున మీకు శత్రువునగుదునా?" (గలతీయులకు 4:16) అని నేను అంటాను.

దైవపూరితమైన యుయస్ రాజ్యాంగమునకు (అది యునైటెడ్ స్టేట్స్ యొక్క చట్టమైయున్నది) బదులు.. ద్వేషపూరితమైన నియంతృత్వ రోమను మత సూత్రములు మరియు సాతాను ప్రతినిధి యొక్క క్రూరమైన నాయకత్వములో ప్రపంచ పాలన నుండి తప్పించుకునేందుకు.. సమస్త దేశములు మృగముయొక్క ముద్రను, నరకాగ్నిని తప్పించుకొనేందుకు నిజము చెప్పడం ద్వేషపూరితమైనదా? సత్యము చెప్పుట ప్రేమించుటయై ఉన్నదని యేసు చెప్పెను. సర్వలోకమునకు సత్యమును బోధించమని మనకు ఆజ్ఞాపించెను.[76] **"మీరు సత్యమును తెలుసుకొందురు, సత్యము మిమ్ములను స్వతంత్రులనుగ చేయును" అని యేసు చెప్పెను (యోహాను సువార్త 8:32)**.

మీరు పోపునైనా లేదా నన్నయినా నమ్మాలి. పోపు యొక్క కొన్ని రహస్యములను మీకు నేను బయలుపరచాను. పోపు యొక్క సంస్థ భూమి మీద సమస్తమైన హేయమైన దానికి తల్లి వంటిది. అది.. 99 శాతం హేయమైనది కాదు.. సమస్తము హేయమైనదే.[77] మీ పరిశుద్ధ గ్రంథము చదవండి.. నేను మీకు సత్యం చెప్తున్నానో లేదో చూడండి. దేవుని నమ్మండి. **"ప్రభువైన యేసుక్రీస్తును నమ్ము అప్పుడు నీవు రక్షింపబడెదవు" (అపొస్తలుల కార్యములు 16:31)**.

---

**72** యెషయా 53:7, మార్కు సువార్త 15:37–39, హెబ్రీయులకు 2:14–18, 3:1–4, 4:14–16, 5:1–6, 7:19–28 **73** నిర్గామకాండము 28:1, 30:30 **74** హెబ్రీయులకు 2:14–17, 3:1, 4:14–15, 5:5–10, 7:26–28, 9:11–28 **75** రోమీయులకు 2:5–6, 5:18, 14:10–12, 2 కొరింథీయులకు 5:10, హెబ్రీయులకు 9:27, యూదా 1:6, 14–15 **76** మార్కు సువార్త 16:15, లూకా సువార్త 9:60–62, అపొస్తలుల కార్యములు 10:42, రోమీయులకు 10:13–15, 1 కొరింథీయులకు 1:17–18, 2 తిమోతికి 4:2 **77** ప్రకటన గ్రంథము 17:3–15, 18, 18:2–13, 23–24

---

మీకు ఆసక్తిగలిగిన మిగతా అంశములపై లిటరేచరు కొరకుగాని మరియెక్కువ సమాచారము కొరకు గాని దయచేసి మమ్ములను సంప్రదించండి.


**Tony Alamo, World Pastor, Tony Alamo Christian Ministries Worldwide • P.O. Box 2948 • Hollywood, CA 90078 USA**

ఇరవైనాలుగు గంటల ప్రార్థన మరియు సమాచారపు లైన్: **(661) 252-5686 • Fax (661) 252-4362**

**www.alamoministries.com • info@alamoministries.com**


నిజముగా వారి పూర్ణ హృదయముతో, ఆత్మతో, మనసుతో, బలముతో ప్రభువుని సేవించదలచినవారికి అవసరమైన వాటన్నిటితో నివసించుటకు యు ఎస్ ప్రాంతములో టోనీ అలామో క్రిస్టియన్ మినిస్ట్రీస్ వరల్డ్ వైడ్, వారు స్థానము కల్పించుదురు.

**ప్రతి మంగళవారము న్యూయార్కు పట్టణములో రాత్రి 8 గంటలకు మరియు మిగతా ప్రాంతములలో రాత్రివేళలయందు ఆరాధన నిర్వహించబడును.**

**సమాచారము కొరకు దయచేసి (908) 937-5723 నంబరుకు కాల్ చెయ్యండి. ప్రతి ఆరాధన తరువాత భోజనము ఏర్పాటు చేయబడును.**

**పాత నిబంధనలో క్రీస్తును 333 కంటే ఎక్కువసార్లు బయలు పరచిన ప్రవచనములు చూపించిన *The Messiah* (ది మెస్సయ్య) అనే అలామో పాస్టరుగారి పుస్తకము కోసం అడగండి.**

పాస్టరు అలామో గారి లిటరేచర్ డిస్ట్రిబ్యూటర్ అగుట ద్వారా ఆత్మల పంటను కోయు పనివానిగ నుండండి.

మా లిటరేచరు మరియు ఆడియో వర్తమానములు పంపించే ఖర్చులతో సహా ఉచితం.

వీటిని ఎవరైనా మీకు డబ్బుకి అమ్మడానికి ప్రయత్నిస్తే దయచేసి, (661) 252-5686 నంబరుకు కాల్ చెయ్యండి.

**ఈ లిటరేచర్ నిజమైన రక్షణ ప్రణాళికను మోసుకొని వెళ్తున్నది (అపోకా 4:12). దీనిని పారవేయవద్దు, మరెవరికైనా అందించండి.**

**మీలో ఇతరదేశములలో నున్నవారిని, మీ స్వంత భాషలో తర్జుమా చెయ్యమని మిమ్ములను ప్రోత్సాహపరచుచున్నాము.**

**మీరు దీనిని తిరిగి ముద్రించినట్లయితే, దయచేసి ఈ కాపీరైటును మరియు రిజిస్ట్రేషన్ పొందుపర్చండి:**


© Copyright 1983, 2006, 2012, 2013, 2014 All rights reserved World Pastor Tony Alamo ®Registered 1983, 2006, 2012, 2013, 2014